

రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 36

సహర్
ఉ॥ 04 : 59

## వైభవోపేతంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో హోలీ సేవ

16లో...




# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 26, మార్చి 2024 | 16 పేజీలు


# రంగుల హోలీ ఆనంద కేళీ

- రంగులతో నిండిన వీధులు
- కేరింతలు కొడుతూ జరుపుకున్న వేడుకలు
- ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

ప్రభాతవార్త, సూర్యాపట : హోలీ పండుగ సంబురాలు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. గ్రామ, పట్టణ వీధులన్ని రంగులతో నిండిపోయాయి. ప్రశాంత వాతావరణంలో వేడుకలు పెద్దలు, పిల్లలు జరుపుకున్నారు. చిన్నా, పెద్ద తేడా మరిచి రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని గ్రామాలు, పట్టణాల్లో వీధుల్లో యువత కేరింతలు కొడుతూ ఉత్సాహ భరితంగా హోలీ సంబురాలు చేసుకున్నారు. దీపావళి తరువాత అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో హోలీ కూడా ప్రధానమైంది. ఈ పండుగ సత్య యుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాల్లో పేర్కొన్నారు. హోలీ అనగా అగ్నితో పునీతమైనదని అర్థం.

మధ్యపేజీలో...











- కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠ
- ఏం జరుగుతుందోనని కార్యకర్తల్లో టెన్షన్

# అయోమయం గందరగోళం

భువనగిరి, ప్రభాతవార్త : ప్రధాన పార్టీల నాయకులు తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల ప్రచారానికి పదును పెడుతుంటే కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎంపికపై నాంచుడి ధోరణి అవలంభిస్తుంది. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠత నెలకొనడమే కాకుండా అంతా అయోమయం గందరగోళంగా మారుతుండడంతో ఏమి జరుగుతుందోనని కార్యకర్తల్లో టెన్షన్ మొదలవుతుంది. నాంచుడేంటి ...? తేల్చుడు ఎప్పుడు ...? అంటూ కొంతమంది నాయకులే ఆ పార్టీ అగ్రనేతలను ప్రశ్నిస్తున్నా భువనగిరి లోక్‌సభ అభ్యర్థి ఎంపిక పీఠముడి వీడడం లేదు. ఎన్నికల నోటిఫికేషన్ గడువు సమీపిస్తున్న కొద్ది భువనగిరి ఎంపీ స్థానాన్ని ప్రకటన చేయడానికి ఎందుకు జాప్యం జరుగుతుందని కార్యకర్తలు గందరగోళానికి గురవుతున్నారు.

2 లో..



## తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి మధ్య పోటీ

### బిఆర్ఎస్ కనుమరుగు

- ఎన్నికలలో నిరంకుశ బిజెపిని ఓడించండి కాంగ్రెస్‌ను గెలిపించండి : మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మఠంపల్లి మార్చి 25 ప్రభాతవార్త : రానున్న పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి మధ్యే పోటీ ఉంటుందని, బిఆర్ఎస్ రాష్ట్రంలో కనుమరుగు కానుందని, నిరంకుశ బిజెపిని ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మట్టపల్లిలో ఈ నెల 30వ తేదీన జరగనున్న నల్లగొండ పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి సమావేశ స్థల పరిశీలన, ఏర్పాట్లు తదితర అంశాల పై ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు.

2వ పేజీలో...

# తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి మధ్య పోటీ, బిఆర్ఎస్ కనుమరుగు

మొదటి పేజీ తరువాయి

ముందుగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహుడిని దర్శించుకున్నారు. ఆలయ పాలకమండలి సభ్యులు, అర ్చకులు వీరికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో నిరంకుశ మోడీ పాలనను అంతమొందించేందుకు బిజెపిని ఓడించాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న మోడీ, కెసిఆర్‌లు ఇద్దరు ప్రతి పేదవాడికి ఇండ్లు నిరి ్మ స్తామని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని మోసం చేశారన్నారు. మోడీ రైతులను సంపన్నులుగా చేస్తామని 2016 నుండి 2022వరకు మాయ మా టలు చెప్పి రైతులను మోసం చేశారన్నారు. మద్దతు ధరకు చట్టం చేయాలని, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పోరాటం చేసిన రైతులు 730మంది చని పోయారన్నారు. దేశ చరిత్రలోనే మోడీ పాలనలో పార్లమెంట్ వ్యవస్థ ధ్వంసమైందన్నారు. చివరి పార్లమెంట్ సమావేశాల్లో 146మంది ఎంపిలను సస్పెండ్ చేసిన చరిత్ర మోడీదన్నారు. తెలంగాణ ఏర్పాటు సందర్భంగా హామీ ఇచ్చిన కాజీపేట రైల్వే స్టేషన్, బయ్యారం స్టీల్ ప్లాంట్, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు తుంగలో తొక్కారన్నారు. రానున్న ఎన్నికలలో ఎన్‌డిఏ కూటమి చిత్తుకాబోతుందని, ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. తెలంగాణలో 13 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. నల్లగొండ పార్లమెంట్ స్థానంలో ఉన్న 7 నియోజకవర్గాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 3 లక్షల మెజార్టీ వచ్చిందని, పార్లమెంట్ ఎన్నికలలో దేశంలోనే అత్యధిక మెజార్టీ వస్తుందన్నారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో వీర కాంగ్రెస్ సైనికులు ఉన్నారని, చెమటోడ్చి రక్తం ధారబోసి దశాబ్దాలుగా ఈ జిల్లాలో కాంగ్రెస్‌ను ముందుభాగాన ఉంచుతున్నారని వారికి నా సెల్యూట్ అన్నారు. సన్నాహక సమావేశానికి కావలసిన ఏర్పాట్ల కమిటీలను ప్రకటించారు. 3 వేల మందికి పైగా సమావేశానికి రానున్న సందర్భంగా వారికి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసే విధంగా సూచించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, పార్టీ మండల అధ్య క్షులు భూక్య మంజీనాయక్, ఎండి.నిజాముద్దీన్, తన్నీరు మల్లికార్జున్, రాంశెట్టి అప్పారావు, కరీం, జహంగీర్, హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, కోతి సంపత్‌రెడ్డి, ఆదూరి కిశోర్‌రెడ్డి, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, బచ్చలకూరి బాబు, చిలక గురవయ్య, వల్లపుదాసు మహేష్, భీముడునాయక్, మాలోతు సక్రునాయక్, సింగారపు సైదులు, యల్లారెడ్డి, గెల్లి విద్యాసాగర్, వంగవేటి వేణుగోపాల్‌రావు, పోసెట్టి నర్సింహారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అయోమయం గందరగోళం

మొదటి పేజీ తరువాయి

రోజుకో పేరును తెరపైకి తీసుకొస్తున్న అధిష్టానం ఎవరు పేరు ఖరారు చేయకపోతుండడంతో అటు నేతలు, ఇటు కార్యకర్తలు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. భువనగిరి పార్లమెంట్ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా బూర నర్సయ్యగౌడ్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్, సీపీయం అభ్యర్థిగా ఎం.డీ.జహంగీర్‌లను ఇప్పటికే అధిష్టానం ప్రకటించింది. భువనగిరి ఎంపీ స్థానానికి పేరు ఖరారు అయిన నాటి నుంచి అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో దూసుకుపోతుంది. అదే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎంపీ అభ్యర్థిని ప్రకటించకుండా నాంచుడి ధోరణి అవలంభిస్తుండడంతో పరిస్థితి గందరగోళంగా తయారైంది. కార్యకర్తల్లో నెలకొన్న ఉత్కంఠతకు తెర దించి పార్టీ కోసం పనిచేసే వ్యక్తికే భువనగిరి ఎంపీ స్థానాన్ని కేటాయించాలని క్షేత్రస్థాయిలోని కార్యకర్తలు, నాయకులు అభిప్రాయపడుతున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ పార్వతిరామలింగేశ్వర స్వామి కళ్యాణం



## భారీగా తరలివచ్చిన భక్తజనం

## నేడు అమనగల్లుకు మంత్రుల కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్, ఎమ్మెల్యే బిఎల్ఆర్‌లు రాక

## చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అశోక కుమారి

**వేములపల్లి ప్రభాతవార్త:** కాకతీయురాజుల కాలం నాటి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే అతి పురాతన దేవాలయం, పడమర ముఖాద్వారం కలిగి ఉన్న వేములపల్లి మండలం అమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతిరామలింగేశ్వర ఆలయంలో రెండవరోజు ఆదివారం సామాజిక వేత్త, ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అశోక కుమారి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి వచ్చిన వేద పండితులు, దేవాలయ అర్చకులు రెంటాల మణి శర్మ, సతీష్ శర్మ, గ్రామ పురోహితులు సూర్యనారాయణ శర్మల ఆధ్వర్యంలో వేద మంత్రాలు నడుమ శ్రీ పార్వతి రామలింగేశ్వరుల కళ్యాణం భారీగా తరలివచ్చిన అశేష భకతన జన సందోహం నడుమ కళ్యాణం కమనీయం రమణీయంగా కన్నుల పండుగగా జరిగింది. స్వామివారి కళ్యాణంలో దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు - అశోక కుమారి, మాజీ చైర్మన్ ఎల్గపల్లి వెంకటేష్ తో పాటు వందలాది మంది దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. మూడవ రోజు తెల్లవారితే మంగళవారం కాకతీయ కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న అగ్ని గుండాల కార్యక్రమం వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు అగ్నిగుండాల నుంచి శివ, శివ నామస్మరణతో నడుచుకుంటూ బయటకు వచ్చి తమ కోరికలు మొక్కలు తీర్చుకున్నారు. నేడు అమనగల్లుకు నలుగురు మంత్రులు రాక వేములపల్లి మండలం అమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతిరామలింగేశ్వర ఆలయంలో నిర్వహించనున్న జాతర ముగింపు వేడుకలకు మంగళవారం సాయంత్రం రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండ సురేఖ, సీతక్కతో పాటు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) తదితరులు పాల్గొనటం జరుగుతుందని ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అశోక కుమారి తెలిపారు.















జాతరకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చే వేలాది భక్తులు సౌకర్యార్థం అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరిగిందని, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేములపల్లి ఎస్ఐ దాచేపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో దేవాలయం చుట్టూ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతరకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం సూర్యాపేట నుండి ప్రతి 5 నిమిషాలకు వయా భీమవరం మీదగా మిర్యాలగూడకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్ సహాయ సహాకారాలతో ముమ్ముందు దేవాలయంతో పాటు గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# చౌటుప్పల్‌లో ఘనంగా హోళీ వేడుకలు





చౌటుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా సోమవారం హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వసంత రుతువును ఆహ్వానిస్తూ వయో, లింగ భేదం లేకుండా వివిధ రకాల రంగులు, ద్రవాలతో హోళీ వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి కాముడు కాల్చారు. స్థానిక బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాముడు కాల్చారు. చౌటుప్పల్ కచ్చీరు(రచ్చబండ) వద్ద భవానీ యూత్ ఆధ్వర్యంలో హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా స్థానిక సీతారామచంద్ర స్వామి ఆలయం ముందు స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని చేపట్టి హోళీ వేడుకలను నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె బాలక్రిష్ణగౌడ్, భవానీ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఒరగంటి రాజేందర్‌గౌడ్, వరగంటి మహేందర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, ఊడుగు మల్లేశం, తాడూరి పరమేష్, అమృతం వెంకటేశం, స్నేహ యూత్ అధ్యక్షులు గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, చింతల తిరుమల్‌రెడ్డి, దేప రాజు, మామిడి శివకుమార్, కుమార్, ఒరగంటి వెంకటేశం, వనం ధనుంజయ్య, మామిడి రాములు, చింతల శశిధర్‌రెడ్డి, పాలకుర్ల గణేష్, తోర్పునూరి పరమేష్, దాకోజు అజయ్‌తో పాటు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు. అదే విధంగా రత్నానగర్, హనుమాన్‌నగర్, భరత్‌నగర్, సుందరయ్య కాలనీ, మారుతీనగర్ తదితర కాలనీల్లో హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో ఒకరిపై ఒక్కరు రంగులు వేసుకుంటూ ఆటా.. పాటలతో హోళీ వేడుకలను నిర్వహించారు. అదే విధంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో కాంశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, దాచెపల్లి శ్రీనివాస్, కాంశెట్టి వెంకన్న, నాంపల్లి అంజయ్య, ఇమ్మడి ఈశ్వర్ తదితరులున్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ః ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్ఆర్



**హాలియా, ప్రభాతవార్త. మార్చి 25:** మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీలోని డీవీకె రోడ్డులో సుప్రీయ బోర్‌వెల్స్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహద పడతాయన్నారు. మండు వేసవిలో ప్రజలు తాగుఈనటికి అల్లాడు తున్నారని అలాంటి వారికి చల్లని నీటిని అందిస్తే మేలు జరుగు తుందన్నారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సుప్రీయ బోర్‌వెల్స్ అధినేత చింతరెడ్డి కోటిరెడ్డిని వారు అభి నందించారు. అనంతరం కుందూరు రఘువీర్‌రెడ్డిని, బత్తుల లక్ష్మారెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, టౌన్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, జిల్లా నాయకులు గౌని రాజారమేష్‌యాదవ్, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చింతరెడ్డి బ్రదర్స్, కూన్‌రెడ్డి రాఘవరెడ్డి, సాగర్ ప్రసాద్, పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులపై పోలీసులు మెరుపు దాడులు

చౌటుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలంలో బెల్టు షాపులపై పోలీసులు సోమవారం మెరుపు దాడులు నిర్వహించారు. హోళీ వేడుకల సందర్భంగా మద్యం షాపులు బంద్ కావడంతో గ్రామల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఈ క్రమంలో పోలీసులు బెల్టు షాపులను తనిఖీ చేసిన క్రమంలో లక్కారంకు చెందిన సిలివేరు లింగస్వామి షాపులో దాడులు నిర్వహించగా ఎలాంటి లైసెన్సు లేకుండా అక్రమంగా సుమారు రూ.3549 విలువచేసే బీర్లు 6 బాటిల్స్, మద్యం ఓసి 90 ఎంఎల్ బాటిల్స్-16, ఐబి 180 ఎంఎల్ బాటిల్స్-5ను స్వాదీనం చేసుకున్నారు. అదే విధంగా తూప్రాన్‌పేటకు చెందిన పుసుకూరి అనసూర్య షాపుపై దాడులు నిర్వహించగా వారి వద్ద నుంచి రూ.13864 విలువచేసే బీరు బాటిల్స్-17, ఓసి 90 ఎంఎల్ సీసాలు- 95, క్వార్టర్ సీసాసు-8 బాటిల్స్‌ను స్వాదీనం చేసుకున్నారు. అదే విధంగా లింగోజిగూడెంకు చెందిన తోర్పునూరి నర్సింహా షాపుపై దాడులు నిర్వహించగా రూ.2742 విలువచేసే కింగ్ ఫిషర్ బీర్లు-12, ఐబి క్వార్టర్లు-4లను స్వాదీనం చేసుకున్నారు. చికన్ షాపు నిర్వాహకుడు బొడిగె మహేందర్ అక్రమంగా నిల్వ చేసిన రూ.2714ల విలువచేసే బీర్లు-10, మద్యం సీసాలను స్వాదీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు. అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# నాగార్జునసాగర్‌ను సందర్శించిన వియత్నాం మీడియా ప్రతినిధులు

నాగార్జునసాగర్, మార్చి 25, ప్రభాతవార్త:

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్‌ను సోమవారం నాడు వియత్నాం దేశ మీడియా ప్రతినిధులు సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం మర్రి చెన్నారెడ్డి హ్యూమెన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో మార్చి 18 నుండి మార్చి 30 వరకు జర్నలిజం పబ్లిక్ రిలేషన్స్ అనే అంశంపై వియత్నాం మీడియా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వియత్నాం మరియు ఇండియా సాంకేతిక మరియు ఆర్థిక సహకారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం నాడు నాగార్జునసాగర్‌లోని నాగార్జునకొండ మ్యూజియం, నాగార్జునసాగర్ డ్యామ్‌ను సందర్శించారు. అనంతరం బుద్ధవనం చేరుకున్న వియత్నాం మీడియా ప్రతినిధులకు మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాస్‌రావు, ప్రోటోకాల్ డిప్యూటీ తహశీల్దార్ శరత్‌చంద్ర, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. బుధవనం సందర్శించిన అనంతరం ఈ బృందము మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. మహాస్థూపం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బుద్ధవనం డాక్యుమెంటరీని స్క్రీన్‌పై వీక్షించారు. వీరితోపాటు మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ పిక్చర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూషన్ నోడల్ అధికారులు వడ్ల శ్రీనివాస్, డాక్టర్ కుందోజు సురేష్ కుమార్, శరత్, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ, బుద్ధవనం సూపర్వైజర్ విష్ణు తదితరులు ఉన్నారు.



# వృదాగా పోతున్న నీరు.. పట్టించుకోని అధికారులు..

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 25 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో నిండు వేసవిలో సైతం తాగునీరు లేక ప్రజల ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఓ పక్క యదేచ్ఛగా నీరు వృదా అవుతున్నా ఏ ఒక్కరికి పట్టింపు లేకుండా పోయింది. గత కొంత కాలంగా పట్టనంలోని బాలుర ఉన్నత పాఠశాల వద్ద గల నీటి ట్యాంకు నిండి వృదాగా పోతున్నాయి. నీరు వృదాగా పోవడం మూలంగా ట్యాంకు వద్ద పాకూరు కట్టి ప్రజలు జారిపడిన సంఘటనలు లేకపోలేదు. ఈ విషయంపై సంబంధిత అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి నీరు వృదా కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా హోళీ వేడుకలు

బీబీనగర్, మార్చి 25 ప్రభాతవార్త



బీబీనగర్ మండల వ్యాప్తంగా సోమవారం హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి కామ దాహనం మరుసటి రోజు ఉదయం హోళీ వేడుకలను నిర్వహించారు. ఒకరికి ఒక్కరు రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో చిన్నా, పెద్దా, తేదా లేకుండా సంబూరాల్లో మునిగిపోయారు. యువత బ్యాండ్ మేళాలతో కేరింతలతో గ్రామాల్లో రంగులు చల్లుకుంటూ హోళీ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించుకున్నారు. హోళీ వేడుకల సందర్భంగా మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు.

# నారాయణపురంలో ఘనంగా హోళీ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 25 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన సోమవారం హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి కామ దాహనం చేసిన సోమవారం రోజు ఉదయం హోళీ వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో చిన్నా, పెద్దా, తేదా లేకుండా సంబూరాల్లో మునిగిపోయారు. యువత రంగులు చేతపబుట్టకుని వీధుల్లో తిరుగుతూ హళ్షళీ వేడుకలను నిర్వహించుకున్నారు. హోళీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు

మునగాల ప్రభాతవార్త:

మునగాల మండల పరిధిలోని పల్లి గ్రామాల్లో హోళీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చెన్న పెద్ద రంగులను జలుకుంటూ హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోళీ కార్యక్రమంలో యూత్ సభ్యులు రాజకీయ నాయకులు స్నేహపూర్తి భావంతో హోళీ వేడుకలు చేసుకున్నారు.



# శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**

శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ వైదిక బ్రాహ్మణ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మంత్రమూర్తి శంకరమూర్తిలు అన్నారు. వైదిక బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన పంచాంగాన్ని పట్టణంలోని స్థానిక పెరిక కళ్యాణ మండపంలో పట్టణ ప్రముఖులు, పురోహితులతో కలిసి సోమవారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. బ్రాహ్మణులు కలిసికట్టుగా ఐక్యంగా ఉండాలని, ఎటువంటి సమస్యలు వచ్చిన పరిష్కరించడంతో పాటు వారి సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరం ప్రజలకు అన్ని రంగాల్లో విజయం కలగాలని భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన పురోహితులకు పంచాంగాన్ని అందించారు. ఈ సందర్భంగా అతిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్తవరపు పాండురంగారావు, పైడిమర్రి



సత్తిబాబు, బొలిశెట్టి కృష్ణయ్య, ఎస్.ఆర్.కె.మూర్తి, ప్రధాన కార్యదర్శి పులి అచ్యుతరామ శర్మ, దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ, వేదమూర్తులు విష్ణు, బోట్ల హరిప్రసాద్ శర్మ, మహంకాళి రామప్ప శాస్త్రి, ఇరువంటి వెంకటరమణ, పురోహితులు ఫణి, రాజశేఖర్, సాయి, హనుమాత్ శాస్త్రి, నియోజకవర్గ పురోహితులు పాల్గొన్నారు.




## మండలంలో ఘనంగా హోలీ వేడుకలు

**నడిగూడెం, మార్చి25, ప్రభాతవార్త ::**



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో హోలీ వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాలతో నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, రంగులు చల్లుకుంటూ కేరింతలు వేస్తూ గ్రామ వీధుల్లో ఆనందోత్సాహాలతో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. నడిగూడెం, బృందావన పురం, తిరుపురం, రామాపురం, కేశవాపురం, రావ చంద్రాపురం, తదితర గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. సెలవు రోజు కావడంతో విద్యార్థులు, యువకులు కూడా వేడుకల్లో పాల్గొన్నారు. హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు, జడ్పీటీసీ బాణాల కవితానాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీ.వెంకటరెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు సతీష్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్, తదితరులు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## రంగుల హోలీ.. ఆనందాల ఖేలి..

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**



సోమవారం హోలీ పూర్ణిమను పురస్కరించుకొని పట్టణంలో పలు కాలనీలలో వీధులలో యువకులు చిన్నారులు హోలీ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. ఆదివారం రాత్రి కామ దహన కార్యక్రమాన్ని నిర్వహించి సోమవారం ఉదయం రంగులు జల్లుకునే కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. శ్రీమన్నారాయణ కాలనీలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారంగుల అజన్ గౌడ్ ఆధ్వర్యంలో యువకులు, మమిళలు, చిన్నారులు రంగుల వేడుకను ఉత్సాహపరితంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హోలీ పండుగ కుల మతాలకు అతీతంగా నిర్వహించుకునే పండుగని అన్నారు. రసాయనాలు కలవని సహజ రంగులను వినియోగించాలని ఆయన కోరారు. అదేవిధంగా భవాని నగర్, నయా నగర్, శ్రీనివాస్ నగర్‌లలో యువకులు ఉదయం నుండే ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ తమ తమ స్నేహితులను కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని సంతోషకరమైన వాతావరణము ఆస్వాదించారు. పలు అపార్ట్మెంట్ లలో మహిళలు హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ హోలీ పండుగ తమ జీవితంలో మర్చిపోలేనిదని పలువురు యువకులు తెలిపారు.

## కూలీల వేతనాలు పెంచాలి

**నడిగూడెం, మార్చి25, ప్రభాతవార్త ::**

గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పనులు ముమ్మరంగా కొనసాగుతున్నందున ఉపాధి కూలీల వేతనాలు పెంచాలని రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. రోజుకు రూ.500ల నుంచి రూ.600ల వరకు వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. చాలి చాలని వేతనాలతో ఉపాధి కూలీలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గ్రామాల్లో అర్హులైన వారికి కొత్తగా జాబ్‌కార్డులు మంజూరు చేసి పనులు చేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో కూలీల వేతనాలు సైతం పెంచాలన్నారు. గ్రామాల్లో పనులు జరగగా కూలీలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వేతనాలను పెంచాలని వీరాంజనేయులు డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న శ్రీ సంతాన వేణుగోపాల స్వామివారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం దేవతాహ్వానం, మండప పూజలు, భేరి పూజ, హోమము, ధ్వజారోహణ జరిపి సంతానం లేని దంపతులు గరుడ ప్రసాదం అందించారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా ధ్వజారోహణ అనంతరం దంపతులు స్వామివారి గరుగ ప్రసాదం స్వీకరిస్తే సంతానం కలుగుతుందని ఒక్కడి భక్తుల విశ్వాసం. వందల సంవత్సరాలుగా ఇక్కడ దంపతులకు స్వామి అనుగ్రహముతో సంతానం కలిగిందని, అందుకే స్వామికి శ్రీ సంతాన వేణుగోపాల స్వామి అని పేరు వచ్చిందని దేవాలయ అర్చక పురోహితులు తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. రాత్రికి ఎదురుకోలు దివిటీ ఉత్సవం



స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం నిర్వహిచబడును. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ యాదా వెంకటేశ్వర్లు, ధర్మకర్తలు యాదా రమేష్, శ్రీనివాసరావు, నరసింహారావు, సురేష్, దేవాలయ కమిటీ సభ్యులు నందుల శాస్త్రి, హనుమంతరావు, సింగరయ్య, ఏడుకొండలు, వీరబాబు, భక్తులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలల్లో భోజన పథక బిల్లులు మంజూరు చేయాలి

**నడిగూడెం, మార్చి25, ప్రభాతవార్త ::**ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న నేపథ్యంలో నెలవారీగా బిల్లులు మంజూరు కాక ఏజెన్సీలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. నాలుగైదు మాసాలుగా ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథక బిల్లులు చెల్లించడం లేదని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి భోజన పథకాన్ని నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికి ఫలితం లేకుండా పోయిం దని అంటున్నారు. బిల్లుల మంజూరులో జాప్యం జరుగుతుండడంతో వచ్చిన లాభం వడ్డీలకే సరిపోతుందని భోజన పథక ఏజెన్సీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే భోజన పథక బిల్లులను మంజూరు చేయాలని కోరుతున్నారు.

## మృతి చెందిన కళాకారులను స్మరించుకుందాం

**మునగాల ప్రభాతవార్త:**



మండలంలోని రేపాల గ్రామ వెలుగు నాట్యమండలి స్థాపకులు కోదాటి లక్ష్మీనరసింహారావు శత జయంతిని పురస్కరించుకొని అలనాటి కళాకారులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమ ముఖ్యఅతిథి పందిరి పుల్లారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మారుమూల గ్రామమైన రేపాలకు గుర్తింపు తెచ్చిన కళాకారులను స్మరించుకోవడం తమ అదృష్టమని అన్నారు. దేవస్థాన మాజీ చైర్మన్ గడ్డం గోవర్ధన్ రెడ్డి కళాకారుల వారసులను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి, దేవస్థానం చైర్మన్, సారిక చినరామయ్య, నీలకంఠం రమేష్, బెజవాడ సీతారాములు, మాచర్ల రామయ్య, అక్కిరాజు, గోపాలకృష్ణరావు, కందిబండ మోహన్‌రావు, కందిబండ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేపాల లక్ష్మీనరసింహా కళ్యాణం

**మునగాల ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రేపాలలో లక్ష్మీ నరసింహ కల్యాణాన్ని ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణ వేడుకలు ముస్తాబ్ చేసి వేదమంత్ర పండితోచరణ్ మధ్య కళ్యాణాన్ని నిర్వహించారు. తొలుత ఎదుర్కొల్లు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కళ్యాణ మహోత్సవానికి నల్గొండ, ఖమ్మం, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై వేడుకల్లో పాలల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సారికి రామయ్య, ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి, వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరె8డ్డి, ఆలయ అర్చకులు రామకృష్ణ చార్యులు, కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, వీరస్వామి, గ్రామస్తులు పొనుగంటి రంగ, పందిరి పిచ్చిరెడ్డి, గడ్డం గోవర్ధన్ రెడ్డి, నీలకంఠ రమేష్, బెజవాడ సీతారాములు, గోపాలకృష్ణ కందిబండ మోహన్‌రావు, కందిబండ ఉపేందర్, మాచర్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేడు పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** మండల పరధిలోని నెమలిపురం, దొరకుంట ఏజీయల్, గొండ్రియాల, తమ్మర గణపవరం ఏజీయల్, కూచిపూడి ఏజీయల్, కెటిఎల్ ఇండస్టియల్ ఫీడర్లలో మంగళవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూరల్ ఏఈ ఆర్.శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏరియా ఫీడర్లలో లైన్లోకి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు నరికివేత, మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయా గ్రామాల వినియోగ దారులు విద్యుత్ అంతరాయనికి సహకరించాలని ఆయన కోరారు.

## కులమతాలకతీతంగా నిర్వహించే పండుగ హోళి

కట్టంగూర్, మార్చి 25 ప్రభాతవార్త



కుల,మత బేధాలకతీతంగా నిర్వహించుకునే పండుగ హోలి పండుగ అని కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. సోమవారం హోళి పర్వదినం సందర్భంగా మండల ప్రజలకు హోళి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి పలువురు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు జడ్పీటిసి బలరామ్ ఇంటికి వెళ్లి జడ్పీటిసితో కలిసి హోలి ఆడి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చౌగోని జనార్ధన్,నాయకులు యర్కల మల్లేష్‌గౌడ్,రెడ్డిపల్లి మనోహర్, పొడిచేటి సైదులు, మునుగోటి ఉత్తరయ్య, అయితగోని సైదులు, పోగుల అంజయ్య, కళ్లెం నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా యువకులు హోలీ వేడుకులు

నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:



హోలీ పండుగను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు యువకులు అత్యంత ఉత్సాహంగా రంగుల హోలీ వేడుకలు ఆనందోత్సవాలతోఘనంగా జరుపుకున్నారు. ఒకరి పై ఒకరు రంగుల జల్లుకుంటూ కేరింతలు కొట్టారు. మిత్రులకు, సన్నిహితులకు వారు రంగులు పూసారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల అంజనీ, రాయపూడి రోషిత్, సోమనబోయిన సాయినవీన్, లక్కం శ్యామ్, గొలుసు పవన్, కైలాసపు గోపి, పగిడికత్తుల సుదర్శన్, అనంతు మనోజ్, కంభం వినీత్, పగిళ్ళ సాయి, గుండా దిలీప్, సమ్మెటి శివగణేష్, దేశబోయిన భాను, సాయి, ఆదిత్య, గ్రీష్మంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని అన్ని గ్రామాలలోను హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## పండితాపురంలో హోలీ సంబరాలు.

కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో హోలీ సంబరాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తెల్లవారుజాము

నుండి తమ తమ స్నేహితులను వెంట వేసుకొని మిగతా స్నేహితుల ఇండ్లకి వెళ్ళి రంగులు పూసి రంగోలి ఆడుకున్నారు.అదే విధంగా పలు గ్రామాల్లో మహిళలు డప్పులతో నృత్యాలు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ నివాసానికి వెళ్ళి పలువురు యువత, మహిళలు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుని రంగులు పూసుకున్నారు.ఈ సంబరాలో బానోత్ నరసింహనాయక్,మేకల మల్లిఖార్జున్, మేకల లక్ష్మీనారాయణ,బదావత్ నాగరాజు, మేకపోతుల మహేష్,బండి ఉపేందర్, మహిళలు, యువజనులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకలలో పాల్గొన్న శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి

నల్లగొండ అర్బన్, మార్చి 25, ప్రభాతవార్త:-

జిల్లా వ్యాప్తంగా హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. ప్రతి సంవత్సరం పాల్గొని శుద్ధ పౌర్ణమి నాడ హోలీ పండుగను నిర్వహించుకుంటాం. హోలీ పండుగను హోలికా పూర్ణిమ అని కూడా అంటారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు రంగులు పూసుకుని ఎంతో ఆనందంగా పండుగ జరుపుకుంటున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా యువత రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డ్యాన్స్‌లతో ఎంజాయ్ చేశారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని రసాయన రంగులతో ఆడకుండా సేంద్రియ రంగులతో హోలీ సంబురాలు నిర్వహించారు. చాలా మంది ఒకరికోకరు రంగులు వేసుకుని సెల్ఫీలు దిగారు. హోలీ పండుగ ముందు రోజు రాత్రి కామ దహన వేడుకలను పట్టణలంఓ ప్రజలు ఘనంగా నిర్వహించారు. శాసనమండతలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకలలో పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ చందనా దీప్తి, ఏఎస్పి రాములు నాయక్, డి.ఎస్.పి కె.శివరాం రెడ్డి, పోలీసు కుటుంబ సభ్యులు అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తిరుగుతూ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలలో పాల్గొన్నారు. బిజేపి జిల్లా కార్యలయంలో హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, పోతే పాక సాంబయ్య, పార్టీ కార్యకర్తలు హోలీ సంబరాలలో పాల్గొన్నారు.

**తిరుమలగిరి మండలంలోని హోలీ వేడుకలు...**

మండలంలోని వివిధ గ్రామాలలో చిన్న, పెద్ద తేడా లేకుండా హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు



గ్రామస్తులు రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వరుసలేని కావున ఓస్లీ ఒలీల పండుగ అంటూ పాటలు పాడుతూ అరించారు. దీంతో భాగంగా మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ చౌరస్తా వద్ద యువకులు హోలీ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలంఓ కాంగ్రెస్ మండల అద్యక్షుడు ఎల్సోజ్ నరేష్ కౌన్సిలర్ బత్తుల శ్రీను సంకపల్లి కొండల్ రెడ్డి పాపాక సోమేశ్,రామ గౌడ్ జమిలాల్ కృష్ణమాచారి అబ్బాస్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

**హోలీ వేడుకలు జరుపుకున్న నాగారం ప్రజలు...**

నాగారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సోమవారం హోలీ సండుగను పురస్కరించుకొని హోలీ పండుగ వేడుకలను సంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా హోళి సంబరాలు

కట్టంగూర్, మార్చి 25 ప్రభాతవార్త

మండలవ్యాప్తంగా హోళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత, పెద్దవయస్సువారు, మహిళలు, పురుషులు అనే తారతమ్యం లేకుండా ఉత్సాహంగా హోళి సంబరాలను నిర్వ హించారు. ఈసందర్భంగా మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి 2 మాద యాదగిరిలు మాట్లాడుతూ కుల,మత బేధాలకతీతంగా నిర్వహించుకునే పండుగ హోలి పండుగ అన్నారు. హోలి పండుగ అన్నివర్గాలు కలిసి,మెలిసి సంతోషంగా సాగాలనే సందేశాన్ని ఇస్తుందన్నారు. ఈ పండుగను ప్రజలు మండల వ్యాప్తంగా ఆనందోత్సవాలతో జరుపుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు బూరుగు శ్రీను,దార బిక్షం, గట్టిగొర్ల సత్తయ్య, మిట్టపల్లి శివశంకర్,మర్రి రాజరత్నం,రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్,యర్కల శశి,ఐతగోని సైదులు, మద్దెల గణేష్, అంబేద్కర్, పొటిచేటి శ్రీకాంత్, పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో జరిగే హోళి ఉత్సవాలకు తరలివెళ్లారు.

**డిండిలో...** డిండి పట్టణంతోపాటు మండలవ్యాప్తంగా పలు వీధుల్లో ప్రజలు హోలి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. సోమవారం హోళి సెలవు కావడంతో మహిళలు, యువకులు, చిన్నారులు, పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హోళి సంబరాలు నిర్వహించారు.



పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా రంగులు చల్లుకుని ఆనందోత్సవంతో గడిపారు. రంగుల హోలి రంగోలి హోలిపండుగను కులమతాలకతీతంగా, చిన్నా పెద్దతేడా లేకుండా మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. డిండిలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద హోళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పట్టణ ఎస్ఐ రాజును పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి హోళి శుభాకాంక్షలు తెలిపారు.ఈవేడుకల్లో మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ మేకల కాశన్న,ఎంపిటిసి బుసిపాక వెంకటయ్యలతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,యువకులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు





**ఆలయంలో ప్రత్యేక పూజలు**

**మారుమోగిన అయ్యప్ప నామస్మరణలు**

కట్టంగూర్,మార్చి 25,ప్రభాతవార్త

భగవాన్ శ్రీశబరిమల అయ్యప్ప స్వామివారి జన్మ దినోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీసాయి మణికంఠ స్వామి ఆలయంలో శ్రీధర్మశాస్త్ర వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నేత్రపర్వంగా నిర్వహించారు. ఉత్తర నక్షత్ర పర్వదినం సందర్భంగా సోమవారం ఉదయం ఆలయంలో గణపతిహోమంతో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అర్చనలు, అభిషేకాలు, అయ్యప్ప నామ సంకీర్తనలతో హోరెత్తించారు. ఆలయ పూజారి కొటారు సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో తాంత్రిక పద్ధతిలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అయ్యప్పస్వామి వారికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచామృతం, చందనం, భస్మం,పసుపు కుంకుమలతో ఆలయం లోని మూలవిరాట్ కు భక్తుల నామస్మరణల మధ్య అభిషేకాలు చేశారు. అనంతరం దివ్య పదునెట్టాంబడి (18 మెట్ల) పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, స్థానిక ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అంజమ్మ దంపతులు, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్ పద్మ దంపతులు,ఆలయ గురుస్వామి పూల స్వామి, సీనియర్ జర్నలిస్టు ఇల్లెందుల గోపీనాథ్, కమిటీ సభ్యులు కడవేరు మల్లికార్జున్, పిల్లలమర్రి ఉపేందర్, చెరుకు కాశి, గద్దపాటి దానయ్య, ఊట్కూరి రాజశేఖర్, పొడిచేటి నాగేశ్వరి, మద్దెల పద్మ, ఇల్లందుల సంధ్య, జానకి తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు

చండూరు,25మార్చి,(ప్రభాతవార్త):

చండూరులో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి.డాక్టర్ నాగిళ్ల నరసింహ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో సోమవారం హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి.ప్రతి సంవత్సరం పాల్గుణ శుద్ధ పౌర్ణమినాడు హోలీ పండుగ నిర్వహించుకుంటాం.హోలీ పండుగను హోలీకా పూర్ణిమ అని కూడా అంటారు. వయో బేధం లేకుండా మహిళలు, చిన్నపిల్లలు, యువకులు, వృద్ధులు ఈ వేడుకలలో పాల్గొని ఒకరికొకరు రంగులు చల్లుకుని ఆనందంగా జరుపుకుంటారు. హోలీ పండుగ సందర్భంగా డిజె పాటలు, రెయిన్ డ్యాన్స్ లతో యువకులు, పిల్లలు ఎంజాయ్ చేశారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని సహజ సిద్ద రంగులతో హోలీ సంబరాలు నిర్వహించుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుని సెల్ఫీలు దిగారు.హోలీ పండుగ ముందు రోజు ఆదివారం రాత్రి కామదహన వేడుకలను పట్టణంలో ప్రజలు ఘనంగా



నిర్వహించారు.ఈ వేడుకలలో వాకింగ్ గ్రూప్‌సభ్యులంతా పాల్గొన్నారు. బోయపల్లి హనుమంతు, పందుల సత్యం, మాదగోని ఆంజనేయులు, మాదగోని ప్రతాప్, మాదగోని శేఖర్, కర్ణాకర్‌రెడ్డి, యాదయ్య, నక్కపోతు సురేష్, రాజు, గంట శ్రీనివాస్,తాడిశెట్టి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నీలకంఠ రామస్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్

మర్రిగూడ,25మార్చి,(ప్రభాతవార్త):



మండలంలోని శివన్నగూడెంలో శ్రీ నీలకంఠ రామస్వామి వారి రథోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ పూజారులు లింగంగౌడ్‌ను శాలువాతో సత్కరించారు. వారి వెంట తాజా మాజీ సర్పంచ్ సబితా యాదగిరిరెడ్డి, జాల వెంకటేష్, బోడ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండలంలో హోలీ పండుగ వేడుకలు

పెద్దఅడిశర్లపల్లి,మార్చి25,(ప్రభాతవార్త):



మండలంలో సోమవారం హోలీ వేడుకలను ప్రజలందరు ఘనంగా జరుపు కున్నారు, మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం నుండి చిన్నారులు, యువకులు,రంగులో మునిగితేలారు.యువకులందరూ ఒకరిపై ఒకరు రంగులు పోసుకుంటూ కులమతాలకతీతంగా అంగరంగ వైభవంగా హోలీ పండుగ సంబరాలు చేసుకున్నారు,మండలంలోని ప్రజాప్రతినిధులకు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, యువకులు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

## పోలీసులను చూసి మట్టిమాఫియా ఉడాయింపు

నేలకొండపల్లి, మార్చి 25 (ప్రభాతవార్త):



అక్రమంగా మట్టి త్రవ్వకాలు చేస్తున్నారనే సమాచారం మేరకు వెళ్ళిన పోలీసుల వాహనాన్ని చూసి మట్టి మాఫియాదారులు ఉడాయించారు. ఇటీవల మండల కేంద్రమైన నేలకొండపల్లి నందు వెంచర్ల కోసం అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా కొందరు మట్టిమాఫియాదారులు టిప్పర్ల ద్వారా ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తున్నారు. ఈ అక్రమ మట్టి తరలింపు విషయమై స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు సోమవారం వెంచర్ల వద్దకు వెళ్ళిన పోలీసులను చూసి మట్టిమాఫియాదారులు తమ టిప్పర్‌లను, డోజర్‌ను అక్కడి నుంచి తప్పించారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే తగిన చర్యలు చేపడతామని నేలకొండపల్లి ఎస్ఐ తోట నాగరాజు హెచ్చరించారు.

## ఘనంగా హోలీ సంబురాలు

నాగార్జునసాగర్, మార్చి 25, (ప్రభాతవార్త):



నాగార్జునసాగర్ పట్టణంలో హోలీ సంబురాలు సోమవారం ప్రజలు ఆనందోత్స వాలతో జరుపుకున్నారు. పైలాన్ గాంధీ బజార్ వద్ద ప్రధాన మార్కెట్ వద్ద ఆదివారం రాత్రి కామదహనం నిర్వహించారు. సోమవారం ప్రజలు హోలీ పండుగను సాంప్రదాయ పద్దతిలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి ఇంటి వద్ద హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి రఘువీర్ మాట్లాడుతూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అంబరాన్నింటిన హోళీ సంబరాలు

కామేపల్లి, మార్చి 25 (ప్రభాతవార్త :



రంగుల పండుగ హోళీని మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు.పండుగను పురస్కరించుకుని చిన్నపిల్లలు మొదలుకుని వృద్దుల వరకు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.గిరిజన మహిళలు డప్పువాయిద్యాలు, నృత్యప్రదర్శనలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.యువకులు హోళీ సందర్భంగా కేరింతలు కొట్టారు.గత ఏడాదికంటే ఈ ఏడాది వేడుకల ప్రాధాన్యత మరింతగాపెరిగింది. రంగుల పండుగ హోళీతో కామేపల్లి హోరెత్తి పోయింది. జోగ్గూడెం, గరిడేపల్లి, పెద్దలచ్చతండా తదితర గ్రామాల్లో గిరిజ న లు, యువజనులు సాంప్రదాయ బద్దంగా కాముని దాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ వేడుకల్లో చిప్పలపల్లి రఘుపతి,చిప్పలపల్లి రవికుమార్, బుట్టి నాగరాజు,బుట్టి గోపి,బుట్టి ప్రభాకర్,చిలుముల చంద్రశేఖర్, చిలు ముల గణేష్,శ్రీకాంత్, వీరబాబు,చిప్పలపల్లి తేజ,బన్నీ, సురేష్, ఏనూటి సునీల్, అజ్మీర రాందాసు నాయక్,గుడివాడ శ్రీను,అజ్మీర భద్రు, కన్నమాల రాంబాబు,బోడా రాజేష్, జె.రాజేష్,ఎంఎస్ఎస్ పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ పోరాట స్పూర్తితో పోరాటాలు

కామేపల్లి, మార్చి 25 (ప్రభాతవార్త):

భారత స్వాతంత్రోద్యమ విప్లవ వీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 93వ,వర్ధంతి సందర్భంగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో పీవైఎల్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ... భగత్‌సింగ్, రాజ్‌గురు,సుఖదేవ్‌లు బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, వలస పాలనకు వ్యతిరేకంగా దేశంలో స్వేచ్చ స్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడిన త్యాగమూర్తులు అన్నారు.నేటి పాలకులు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోడీ ప్రజా వ్యతిరేకమైన చట్టాలను తీసుకువచ్చి దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు.దేశ సంపదను ప్రైవేట్ వ్యక్తులకు, దోపిడీ శక్తులకు దోసి పెడుతున్నారన్నారు.దేశంలో రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు మద్దతు ధర చట్టం కోసం అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న రైతులను అణచివేస్తున్నారన్నారు. రైతాంగంపై కాల్పులు జరిపి హత్యలు చేస్తున్నారన్నారు.రైతులకు మద్దతుగా మాట్లాడిన వారిని,ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని అక్రమ కేసులు పెట్ట జైల్లో నిర్బంధిస్తున్నారు.దేశం కోసం... దేశ సంపదను కాపాడుకోవడం కోసం, దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోలా దర్గయ్య, షేక్ ఖాసీం, నాగుల్‌మీరా, జగదీష్, సాహితి, పల్లవి తదితరులు పాల్గొన్నారు.




# మునుగోడు వార్త

## అప్పుడే పుట్టిన శిశువును వదిలివెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

చండూరు రూరల్,25మార్చి,(ప్రభాతవార్త):



చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో సోమవారం రోజున అప్పుడే పుట్టిన శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. బంగారిగడ్డ గ్రామ శివారులో సుంకరి యాదయ్య వ్యవసాయ భూమిలో అప్పుడే పుట్టిన మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లగా, గ్రామస్తులు పోలీసులకు, సంబందిత అధికారులకు సమాచారం ఇచ్చారు.108 అబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళుతుండా మార్గ మద్యలో చనిపోయినట్లు తెలిపారు.ఈ విషయంపై బంగారిగడ్డ గ్రామ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సత్యనారాయణ స్వామి వ్రతాలు

చండూరు రూరల్,25మార్చి,(ప్రభాతవార్త):



తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ పరిషత్ కమిటి ఆధ్వర్యంలో సోమవారం లకినేని గూడెం గ్రామంలో గల రామాలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయస్వామి కళా బృందం ,కొంపెల్లి అచ్చాలు గౌడ్,అనంతుల ఆంజనేయులు, తలారి శంకరయ్య, ఆలయ పూజారి పున్న వేణు, యాదయ్య,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత కుట్టుమిషన్ శిక్షణ సర్టిఫికెట్‌ల పంపిణి

నాంపల్లి,25మార్చి,(ప్రభాతవార్త):

నాంపల్లి మండలంలోని నక్క సునంద ఫంక్షన్‌హాల్‌లో సోమవారం ది మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం 45 రోజులు ముగిసిన సందర్భంగా కుట్టుమిషన్ నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నట్లు సంస్థ చైర్మన్ బొజ్జ సంధ్యారాణి తెలిపారు. నాంపల్లి మండల పరిసర ప్రాంత మహిళలకు దాదాపు 20 గ్రామాలలో వెయ్యిమందికి పైగా మహిళలు ఈ ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు,వారికి భవిష్యత్తులో ఈ సర్టిఫికెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని సంస్థ చైర్మన్ బొజ్జ సంధ్యారాణి తెలిపారు.

## పార్వతమ్మకు నివాళులు అర్పించిన సత్తయ్య

నార్కట్‌పల్లి, మార్చి 25 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మంద పార్వతమ్మ సోమవారం అకాల మరణం చెందగా మండల మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఘనంగా రంగుల కేళి హోళి

నార్కట్‌పల్లి, మార్చి 25 ప్రభాతవార్త



రంగుల కేళి హోళి పండుగను మండలమంతటా ఉత్సాహంగా జరుపుకున్నారు. పిల్లా పాప, చిన్నా పెద్ద ప్రతీ ఒక్కరూ ఒకరికొకరు రంగులు చల్లుకుని ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ప్రతి వీధిలో, కూడలిలో పిల్లలు పెద్దలు , అతివలు అందరూ హోళీ సంబరాలను జరుపుకున్నారు. ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో హోళీ సంబరాలు మిన్నంటాయి. దుకాణదారులు, వ్యాపారస్తులు అందరూ ఒకే వేదికపై చేరి రంగులు చల్లుకుని అందరికీ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ప్రశాంతమైన వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ప్రజాప్రతినిధులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం

మునగాల ప్రభాతవార్త:



మునగల మండల పరిధిలోని ముకుందాపురం ఇందిరా వృద్ధాశ్రమంలో మునగాల గ్రామానికి చెందిన మహేష్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహేష్ మాట్లాడుతూ.. అన్నదానం మహాదానం కావున ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలను అనాధాశ్రమం వృద్ధాశ్రమంలో జరుపుకొని వృద్ధులకు అనాధలకు ఆకలి తీర్చాలని కోరారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:

హోలీ పండుగను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని ఆదిత్య రైస్ మిల్లు ఆవరణ నందు వాసవి క్లబ్ వనిత భక్తరామదాసు, వాసవి క్లబ్ కన్యకాపరమేశ్వరీ రాజేశ్వరపురం, గ్రేటర్ నేలకొండపల్లి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆయా క్లబ్‌ల ప్రతినిధులు అత్యంత ఉత్సాహంగా రంగుల హోలీ వేడుకలు ఆనందోత్సాలతో ఘనంగా జరుపుకున్నారు. ఒకరి పై ఒకరు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రసిడెంట్ రేగూరి హనుమంతరావు, డిస్ట్రిక్ ఆఫీసర్ రేగూరి వాసవి, వాసవి క్లబ్ పాస్ట్ ప్రసిడెంట్స్ దోసపాటి ఉపారాణి, తెల్లాకుల జయశ్రీ, క్లబ్ అధ్యక్షులు వల్లభు పరిమళ, అత్తులూరి నాగలక్ష్మీ, కొత్త కరుణ, దోసపాటి నాగేశ్వరరావు, వల్లభ సుధాకర్ పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

సోమవారం అయ్యప్ప స్వామివారి పుట్టినరోజు సందర్భంగా కోదాడ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో మణికంఠ భక్త బృందం వారిచే ఉదయం గణపతి హోమము స్వామివారి అభిషేకములు, స్వామివారికి హోలీ పండుగ సందర్భంగా వసంతోత్సవ కార్యక్రమం, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, దేవాలయ కార్యదర్శి చల్లారా మూర్తి, ఉపాధ్యక్షులు బొలిశెట్ట కృష్ణయ్య హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఈదులవురం శ్రీను, గురుస్వామి భక్త బృంద సభ్యులు రావెళ్ళ కృష్ణారావు, చౌదరి తూముల శివప్రసాద్, గురుస్వామి, కందిబండ మోహన్, మల్లెల రామయ్య, బరాడి రాము, భక్తులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలంటూ మౌన ప్రదర్శన

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

పెట్రోలియం డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం జిల్లా పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో మౌన ప్రదర్శన నిర్వహించారు. ముందుగా గుడిబండ రోడ్డులో గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ మాట్లాడుతూ.. తాము దశాబ్దాల కాలంగా పెట్రోల్ బంకులను నిర్వహిస్తున్నామన్నారు. వినియోగ దారులకు కావలసిన అన్ని రకాల సేవలను సదుపాయాలను అందిస్తున్నా మన్నారు. తమకు ఆయిల్ కంపెనీలు చెల్లిస్తున్న కమిషను గత ఏడు సంవత్సరాలుగా ఎలాంటి పెంపుదల లేకుండా చెల్లిస్తున్నారన్నారు. బంకులో




నిర్వహణ ఖర్చులు విద్యుత్ ఛార్జీలు తదితర ఖర్చులు పెరగడంతో ప్రస్తుతం తమకు వచ్చే కమిషన్ సరిపోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ కమిషన్‌ను పెంచడంతోపాటు ఇతర సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీలర్లు నోటికి నల్ల వస్త్రాన్ని కట్టుకొని మౌన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు గరినే శ్రీధర్ వంగవీటి లోకేష్, గన్నవరపు నాగరాజు శేషు, చంద్రయ్యపాల్గొన్నారు.

## కేంద్రంలో మరొక్కసారి బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం

నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:



కేంద్రంలో మరొక పర్యాయం బిజెపి ప్రభుత్వం అధికారం లోకి రావడం ఖాయమని నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ వెల్లడించారు. దేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోడి మరొక్కసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు తప్పక చేపడతారని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండల బిజెపి కమిటి ఆధ్వర్యంలో సోమవారం కొత్తకొత్తూరు గ్రామం నందు లాభిర్ది సంపర్క్ కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి సందేశాల కరపత్రాలను ఆయన ప్రజలకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




## ఆనందోత్సవాల మధ్య హోలీ పండుగ

చిట్యాల, మార్చి 25, ప్రభాతవార్త:



చిట్యాల పట్టణంలోని అఖిలపక్ష ఆధ్వర్యంలో మొదటిసారిగా హోలీ వేడుక లను ఆనందోత్సాలతో నిర్వహించారు. స్థానిక శ్రీ కనకదుర్గమ్మ కూడలికి చేరుకొని సహజసిద్ధమైన రంగులను చల్లుకుంటూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, రెముడాల లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, వివిధ పార్టీల నాయకులు నారాబోయిన శ్రీనివాస్, పొన్నం లక్ష్మయ్య, చికిలం మెట్ల అశోక్, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, జిట్టా చంద్రకాంత్, జయారపు రామకృష్ణ, జిట్ట బొందయ్య, సాగర్ల గోవర్ధన్, సిలివేరు శేఖర్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా అయ్యప్ప జన్మ నక్షత్ర పూజలు

చిట్యాల రూరల్, మార్చి 25, ప్రభాతవార్త:



హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన ఫాల్గుణ మాసం ఉత్తరా నక్షత్రాన్ని పురస్కరించుకొని సోమవారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ, సహిత అంబిక జగదీశ్వ రాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో వేడుకలు వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బోగ మహేష్ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి, పంచామృత, పుష్పాభిషేకం, ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు చిలివేరు అంజయ్య, ఆవుల పెంటయ్య, మామిడి గణేష్, మెట్టు నర్సింహ్మా, చిలివేరు కృష్ణ, రుద్రారపు లక్ష్మయ్య, బోయపల్లి వెంకన్న గౌడ్, రుద్రారపు వెంకన్న, బాగం బద్రీనాథ్, ఆవుల శేఖర్, భూతం శేఖర్, మెట్టురాము, మామిడి స్వామి, రుద్రారపు శ్రీను, రూపని దుర్గయ్య, బాగం గౌరీశంకర్, కోడి నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగస్వామి మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, మార్చి 25 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి గ్రామానికి చెందిన కందుకూరి లింగస్వామి అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ లింగస్వామి మతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# రంగుల హోలీ ఆనంద కేళీ



మొదటి పేజీ తరువాయి

హోలీ పండుగను హోలీకాపూర్ణిమ అని కూడా అంటుటారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజున ఈ పండుగ వస్తుంది. హోలీ కాముని పున్నమి డోలికోత్సవం అని కూడా అంటారు. హోలీకి సంబంధించి ఎన్నో కథలు పురాణాల్లో పేర్కొన్నారు. హోలీకా దహనం రోజున రాక్షణ రాజు హిరణ్యాకశపుడి కుమారుడి ప్రహ్లాదుడు రోజు విష్ణుమూర్తిని ప్రార్థిస్తుంటాడు. ఈ స్వరణ హిరణ్యకశిపుడికి నచ్చదు. ఈ క్రమంలో ప్రహ్లాదుడిని చంపాలని నిర్ణయించుకుంటారు. రాక్షస సోదరి హోళికను పిలుస్తారు. ఆమె తనకు ఉన్న శక్తితో ప్రహ్లాదుడిని మంటల్లో వేసి ఆహుతి చేయాలని ఆమెను కోరుతాడు. ఈ నేపథ్యంలో హోళికా ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చోబెట్టుకుని మంటల్లోకి దూకుతుంది. ఈ క్రమంలో విష్ణు అనుగ్రహంతో ప్రహ్లాదుడు ప్రాణాలతో బయటక పడగా హోళాకా రాక్షసి మాత్రం మంటల్లో చిక్కుకుని చనిపోయింది. హోలీ దాహనమైన రోజును హోలీ అని పిలుస్తారని ప్రచారంలో ఉంది. ఈ క్రమంలోనే పలు చోట్ల హోళ హనం కూడా చేసునంటారు. డోలోత్సవ ం కూడా నిర్వహిస్తారు. వంగ దేశంలో డోలోత్సవం జరుపుకుంటారు. శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలోని పువ్వులు, రంగులతో ఉత్సవాన్ని జరుపుకున్నట్లు చెపుతుంటారు. రంగులు, పూలు చల్లుకోవడంతో సౌకర్యాలు, ప్రేమ, వెల్లువిరిస్తాయని విశ్వసం. వంగ ప్రాంతంలో రంగులకు బదులు బూడితతో హోలీ జరుపుకుంటారరని చెపుతుంటారు. హోలీ పండుగకు పురాణాల్లో మరెన్నో కథలు ఉన్నాయి. ఉనయి, ఇదిలా ఉండగా సూర్యాపేట జిల్లాలో కలెక్టర్ ఎస్.వెంకటట్రావు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. బాలుర వసతి గృహంలో విద్యార్థుల నడుమ వేడుకల్లో పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలిపారు. సహజ రంగులో కలెక్టర్, విద్యార్థులుహోలీ వేడుకలు జరుపుకున్నారు. కలెక్టరర్ ఈ సందరనంగా విద్యార్థులకు స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. విద్యార్థులు మంచిగా చదువుకుని జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. 10వ తరగతిపరీక్షలు అందరూ మంచిగారాసి 10 జీపీఏ సాధించాలన్నారు. కలెక్టర్ విద్యార్థుల నడుమ హోలీ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు అన్నారు. స్వీట్లు పంపిణీ చేయడం, విద్యార్థులతో గడపడం ఆనందంగా ఉందన్నారు. కలెక్టర్ ఇచ్చిన సూచనలను తప్పనిసరగా పాటిస్తామన్నరు. అదేవిధంగా టీఎన్‌జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, టీఎన్‌జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామం, టీజీవోస్ కార్యదర్శి డా.గోపి, తదితతరులు, కలెక్టర్ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రేమ ఆప్యాయానికి సోదదప్రయానికి హోలీ పండుగ అని అనానద్రు. అదేవిధంగా సూర్యాపేట డీఎస్పీ రవికుమార్ నవిసంలో కూడా హోల వేడుకలు జరిగాయి. హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు పటేల్ రమేష్‌రెడ్డి, పెద్దిరెడ్డి రాజా ఆధ్వర్యంలో కూడా హోలీ వేడుకలు జరిగాయి. తాళ్ళగడ్డలో టీఆర్ఎస్ నాయకులు, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూడా హోలీ వేడుకలు అంబురాన్ని అంటాయి. గ్రీన్ క్లబ్ కూరగాయల మార్కెట్‌లో సైతం పెద్ద ఎత్తున కౌన్సిలర్‌లు, నాయకులు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. నల్గొండ, యాదాద్రి భువనగిరిర జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో హోలీ వేడుకల సంబురాలు అంబున్ని అంటాయి. పలువురు ప్రముఖులు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర భారీ నీరుపారుదల, పౌరసఫరాల శాఖ మంత్రి నలమాద ఉదమ్‌కుమార్, రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడిడ, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, సూర్యాపేట ఎమ్మెల్యే గుండకంట్ల జగదీశ్వర్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు, పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీలు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



## రైతు భీమా... కొనసాగింపుతో భీమా

RYTHU BIMA
FARMER'S INSURANCE



చిట్యాల రూరల్, మార్చి 25, ప్రభాతవార్త: ఏ కారణంతోనైనా రైతు అకాల మరణం చెందితే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమా పథకం చేపడుతున్నది. ఏటా ఒక్కో రైతుకు ప్రీమియం చెల్లించి పాలసీ అమలు చేస్తున్నది. 2023 24 ప్రీమియం చొప్పున చెల్లించి, 2,65,200 మందికి రెన్యువల్ చేసింది. కొత్తగా 23,531 మందిని భీమా పరిధిలోకి తెచ్చింది. దాంతో మొత్తం 2,88,731 మందికి భీమా వర్తించనున్నది. ప్రతి ఏటా ఆగస్టు 13తో భీమా గడువు ముగియనుండగా ఆగస్టు 14 నుంచి కొత్తవి అమల్లోకి వస్తుంది. గత ఐదేళ్ళుగా ఈ పథకం ద్వారా బాధిత కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న తరుణంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రస్తుతానికి ఎలాంటి మార్పులు చేర్పులు చేయకపోవడం విశేషం. 2018 ఆగస్టు 14 నుంచి ఈ పథకం అమలవుతుంది. రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేసింది.

### పత్రాలు ఉంటే చాలు.....

రైతు ఏ కారణం చేతనైనా మృతి చెందితే వారి కుటుంబం వీధిన పడకుండా ఉండేందుకు ఈ పథకం దోహద పడుతోంది. బాధిత కుటుంబానికి రూ. 5లక్షల చొప్పున పరిహారం అందుతోంది. అర్హతలు, పత్రాలు సరిగ్గా ఉంటే ఎలాంటి చిక్కులు లేకుండా భీమా పరిహారం అందించడం ఈ పథకం విశేషం. దీన్ని కొనసాగించేందుకు ఇటీవల బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించింది.

### అర్హతలు ఇలా....

1. పట్టాదారుపాస్ పుస్తకాలున్న ప్రతి రైతుకు రైతు భీమా పథకం వర్తిస్తుంది.
2. 18 ఏళ్ళ నుంచి 59 ఏళ్ళలోపు వయసు ఉన్న వయసు ఉన్న రైతులందరూ ఈ పథకానికి అర్హులు
3. ఏటా ఆగస్టు 14 నుంచి మరుసటి సంవత్సరం ఆగస్టు 13 వరకు పథకం అమల్లో ఉంటుంది.
4. ఏటా నిర్ణీత సమయంలో రెన్యువల్ చేసుకోవటం తప్పనిసరి.
5. నిర్ణీత సమయంలో భీమా నమోదు చేసుకున్న రైతు ఏ విధంగా మరణించినా బాధిత కుటుంబానికి భీమా పరిహారం రూ. 5లక్షలు అందుతుంది.
6. నామినీ ఖాతాలో భీమా పరిహారాన్ని జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి) జమ చేస్తుంది.

## హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం











నకిరేకల్, మార్చి 25, ప్రభాతవార్త: నకిరేకల్ మండల వ్యాప్తంగా హోలీ వేడుకలు ఎంతో ఉత్సాహంగా చిన్న, పెద్ద తేడా లేకుండా రంగులు పోసుకొని పండుగ వాతావరణంలో ఆనందంగా జరుపుకున్నారు. నకిరేకల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం తన క్యాంపు కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నకిరేకల్లు నియోజకవర్గ మండల అద్యక్షుడు చైర్మన్లు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యం ప్రజల సంక్షేమమే ఏకైక మార్గం ప్రజల సంతోషంగా ఉండాలి ఆ సంతోషంలో మనం ఉండాలి ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు ఉండాలి ప్రజలు సంతోషంగా ఉంటే మనం సంతోషంగా లేనట్టు అని భావించాలి అని పెద్దలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, రాజగోపల్ రెడ్డి అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నకిరేకల్ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా రోజుకు 18 గంటలే కాదు 20 గంటలు కష్టపడదాం ఆ ఓపిక నాకుంది వ్యవసాయ రంగాన్ని నీటి పారుదల సంక్షేమ రంగాన్ని నాశనం చేసింద్రు. ఈ రాష్ట్రాన్ని కార్పోరేషన్ అప్పులతో కలిపితే 8 లక్షల కోట్లు అప్పు చేసి ఈ రాష్ట్రాన్ని దొచుకుంది ఒకే ఒక కుటుంబం అని చుప్పున్న ఒక దళారికి ఇక్కడ చెల్లక ఇంకొక దగ్గర మాట్లాడతాడట ఆ దళారు గురించి నేను మాట్లాడను శాంతియుతంగా హోలీని ఎట్లా జరుపుకున్నామో అదే విధంగా నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా మనం ముందుకు పోవాలి హోలీ పండుగ మన సంస్కృతి, మన సంప్రదాయం కాబట్టి దానిని కాపాడుకుందాం అని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు మరియు నకిరేకల్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గాజులు సుకన్య మున్సిపల్ సిబ్బందితో హోలీ సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దామల కిరణ్ కుమార్ రెడ్డి, పైజల సంబయ్య, బిజెఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు, దైద రవీందర్ గాదగోని కొండయ్య, నకిరేకల్ మండల అద్యక్షుడు ఏసు రత్నం, కేతేపల్లి మండల కాంగ్రెస్ అద్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్సాహంగా... ఉల్లాసంగా రంగుల హోలీ

### యువతీ, యువకుల కేరింతలు - వీధులన్నీ రంగులమయం



నేరేడుచర్లటౌన్ మార్చి 25 ప్రభాతవార్త : నేరేడుచర్ల పట్టణ, మండలంలో హోలీ పండుగను అన్ని వర్గాలవారు అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు. వయసుతో సంబంధం లేకుండా చిన్న పెద్ద యువతీ యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు, కులమత బేధం లేకుండా సమీపంలోని స్నేహితులపైవీధుల్లో తిరుగుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ వేడుకలను చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా, కుల మతాలకతీతంగా రంగులు పూసుకొని హోలీ సంబరాలను జరుపుకున్నారు. యువకులు మోటార్ సైకిళ్లపై తిరుగుతూ స్నేహితుల ఇండ్లకు వెళ్లి ఉత్సాహంగా రంగులు జల్లి హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు పరిసర ప్రాంత గృహస్థులకు రంగులు చల్లి ఆనందంగా సాంప్రదాయసిద్ధంగా రంగులు చల్లి హోలీ పండుగను జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా విద్యార్థులతో, యువతీ యువకులతో వీధులన్నీ కోలాహలంగా కనిపించాయి. పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ తమ పార్టీలను పక్కన పెట్టి కలిసికట్టుగా హోలీ వేడుకలను జరుపుకుంటున్నారు. హోలీ సంబరాలలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్,మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు, పాల్వాయి రమేష్, మాజీ సోమప్ప చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, అలక సైదిరెడ్డి, పాండునాయక్, రాచకొండ అజయ్, కట్ట గణేష్‌రెడ్డి, తాళ్ల సురేష్‌రెడ్డి, రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, రెడ్డిమల్ల వెంకటరమణారెడ్డి, సుంకర క్రాంతికుమార్, యడవెల్లి వెంకటరెడ్డి, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, ఇనపాల పిచ్చిరెడ్డి, గుండా సత్యనారాయణ, గోళ్ల సుధాకర్,కుంకు మోహన్‌రావు, యర్రింగ్ నారాయణ, పొనుగోటి జంగారావు, ఉప్పల కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు




మిర్యాలగూడ, మార్చి 25 ప్రభాతవార్త : మిర్యాలగూడలో సోమవారం హోలీ సంబురాలు ఘనంగా జరిగాయి. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు అనందోత్సవాల నడుమ హోలీ వేడుకలను జరుపుకున్నారు. స్నేహపూర్వక వాతావరణంలో చిన్నా పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని అనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)ని వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజా సంఘాల ప్రతినిధులు రాజకీయపార్టీల ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలా సైదులుముదిరాజ్, పైడిమర్రి సురేష్, నాగేశ్వర్‌రావు, గుడిపాటి కోటయ్యయాదవ్, సుదర్శన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, కంచర్ల వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, అంజిరెడ్డి, మక్లా, హరి, లింగయ్య, బిక్షంయాదవ్, సర్నాల వెంకన్నయాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్యే బిఎల్‌అర్‌కు హోలీ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## రంగుల కేళీ.... సంబరాల హోలీ





చిట్యాల రూరల్, మార్చి 25, ప్రభాతవార్త: చిట్యాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మద్య చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రజలు హోలీ పండుగను సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం నుంచే యువతీయువకులు, విద్యార్థులు రంగుల పొట్లాలతో వీధుల్లో సంచరిస్తూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ రంగునీళ్ళు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గంతులు వేశారు. హోలీ..హోలీల రంగ హోలీ అంటూ చిందులు వేశారు. పల్లెలో ఏ వీధిలో చూసినా హోలి వేడుకలు కనువిందు చేశాయి. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హ్యాపీ హోలీ అంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. చిన్నారులు యువతీయువకులు, పెద్దలు కలిసి డిజె నృత్యాలతో ఆడిపాడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు.

### వెలిమినేడులో....

మండలంలోని వెలిమినేడు గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆపార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహగౌడ్, గ్రామశాఖ అద్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, చిరగోని శ్రీశైలం గోలి గణేష్, కాటం సత్తయ్య, అరూరి నర్సింహ్మా, దేశబోయిన మల్లేష్, అంశల శ్రవణ్, గోలి నరేష్, ఉమ్మెంతల శివ రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందకేళిలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

### పెద్దకాపర్తి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....

మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కూడలిలో బాణసంచా కాల్చి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, నాయకులు ఏర్పుల యాదమ్మ నరసింహా, నీలకంఠం నరేష్, బడే లింగయ్య, దుబ్బల లింగయ్య, ఓర్సు సైదులు, ఏర్పుల కృష్ణ, గుంటోజు యాదయ్య, గుండెబోయిన మల్లయ్య, నూతి తిరుమలేష్, ఈరటి మహేష్, గుండపూరి తిరుమలేష్, కొత్త వెంకటేష్, కొత్తసాయి, నీలకంఠం రాజు, నీలకంఠం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గోగువారిగూడెంలో గంగదేవర జాతర

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్ ప్రత్యేక పూజలు**

*మిర్యాలగూడ, మార్చి 25 ప్రభాతవార్త*





మిర్యాలగూడ మండలం గోగువానిగూడెంలో యాదవుల అరాధ్యదైవమైన గంగదేవర జాతర సోమవారం సంప్రదాయతీరిలో ప్రారంభమైంది. జాతర సందర్భంగా సోమవారం తెల్లవారుజామునుంచే యాదవులు రంగరంగుల ప్రభలు అలంకరించి గంప మొక్కలతో గుడివద్దకు చేరుకున్నారు. గజ్జెల లాగులు, భేరి డప్పుచప్పులు , ఓలింగా ఓలింగా నినాదాలతో పెద్ద సంఖ్యలో మహిళలు అందంగా అలంకరించి గంపలని నెత్తిపై తీసుకరాగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) బేరి డప్పు మోగించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సంప్రదాయతీరిలో జాతరను విజయవంతం చేయాలని అకాంక్షించారు. అనంతరం బేరిలు, యాదవుల సంప్రదాయ నృత్యాలు పలువురిని అకట్టుకున్నాయి. అనంతరం ఉచితంగా మంచినీళ్ల బాటిళ్లను ఎమ్మెల్యే బిఎల్అర్ సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, నిర్వాహకులు గౌని గంగయ్య, జంగ స్వాములోరు, బొడ్డు సోమలింగం, మట్టిపల్లి లింగయ్య, పగిడి సోమయ్య, గోపయ్య, మాజీ ఉపసర్పంచ్ జంగా వెంకటయ్యయాదవ్, ఊట్ల వెంకటేశ్వర్‌రావు, దైద మురళీమోహన్, పగిడి సురేష్‌యాదవ్, జంగా లక్ష్మణ్‌యాదవ్, కొండలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పంచాయతీ కార్యదర్శి చందర్‌నాయక్ పర్యవేక్షణలో జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందస్తుగా రెండు మంచినీటీ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మంచినీళ్లను అందజేశారు.

## మిర్యాలగూడ వార్త

## ఘనంగా హోలీ సంబరాలు

*తిప్పర్తి,25మార్చి,ప్రభాతవార్త:*



కామదహనం అనంతరం జరుపుకునే రంగుల కేళి హోలీ పండుగను మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో వయేబేధం, కుల, మత, లింగ వివక్షతకు తావులేకుండా అందరూ పరస్పరం రంగులు పూసుకుని అభినందనలు తెలుపుకుంటూ కేరింతలతో రంగుల పండుగ హోలీని సంబరాలతో జరుపుకున్నారు. పర్యావరణహితం కోరి రంగులను హోలీ వేడుకల్లో వాడుకొని కాలుష్య నివారణకు యువకులు ప్రాధాన్యతనిచ్చారు.

## రాజాపేటలో కామ దహనం కార్యక్రమం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలో హోలీ పండుగ ఒకరోజు ముందుగా జరిగే కమ దహనం కార్యక్రమం ఆదివారం రాత్రి సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. గ్రామంలోని పలు ప్రధాన కోడళ్ళలో కామదాహనాన్ని నిర్వహించారు. మొదటగా చావడి వద్ద కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైరాగ్యం చంద్రశేఖర్ పంతులు పూజలు చేయగా ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఊట్కూరు అశోక్ గౌడ్, గౌటే లక్ష్మణ్, రేగు సిద్ధులు, దాచేపల్లి శ్రీనివాస్, బిర్రు సురేష్, భూక్య శ్రీనివాస్ నాయక్, కుమ్మరి లక్ష్మణ్, కాసోజు సంపత్, కాసోజు బ్రహ్మం, శంకర్, వెంకటేష్, పంది రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలు నిర్వహించిన ఆశ్రమ నిర్వాహకులు

*భువనగిరి ప్రభాతవార్త:*

అనాధ వృద్ధురాలికి అంత్యక్రియలు నిర్వహించి ఓ ఆశ్రమ నిర్వాహకులు మానవత్వం చాటుకున్న సంఘటన భువనగిరి మండలం రాయగిరి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రాయగిరి సహృదయ అనాథ ఆశ్రమంలో మృతి చెందిన జగిత్యాల జిల్లాకు చంఎదిన చంద్రకళను హిందూ సాంప్రదాయ ప్రకారం ఆశ్రమ నిర్వాహకులు అంత్యక్రియలు నిర్వహించారు. నిర్వాహకులు యాకుబీ కుండ పట్టి దహన సంస్కారాలు చేశారు. మానవత్వం చాటుకున్న యాకుబిని పలువురు అభినందించారు. యాకుబ్ బీ చంద్రకళ లాంటి సుమారుగా 200 మంది అనాథలక ఇలా దహన సంస్కారాలు నిర్వహించారు.



## ఘనంగా బుడిగె పెంటయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య**

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘున ాథపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనకు అన్ని పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రఘునాథపురం గ్రామస్తులు, మండలంలోని పెంటయ్య గౌడ్ అభిమానులు ఆప్తులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పెను ప్రమాదం తప్పింది

*మోత్కూరు, ప్రభాతవార్త:*



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో పన్నాల శ్రీనివాస్ రెడ్డి, రైతు పొలం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు అజాగ్రత్తగా సిగరెట్టు తాగి విసిరివేయడంతో సోమవారం గడ్డివాము తగలబడింది. అగ్నిమాపక సిబ్బంది త్వరగా రావడంతో ఆ ప్రాంతంలో పెద్ద ప్రమాదం తప్పిందని రైతులు వాపోయారు. సోమవారం జరిగిన సంఘటన వివరాలు పన్నాల శ్రీనివాస్ రెడ్డి పాత్రికేయులకు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు అజాగ్రత్తగా సీగ్రెట్ తాగి సిగరెట్లు పారువేయడంతో మెల్లమెల్లగా గడ్డివాముకు అంటుకుంది. గడివాము నుండి పరిసర ప్రాంతంలో ఉన్న కోళ్ల ఫారాలకు వరి పొలాలకు వేసవికాలంలో చేరుకునే లోపే ముందు జాగ్రత్తగా ఫైర్స్ సిబ్బందికి ఫోన్ చేయడంతో త్వరగా చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను అర్పి పెను ప్రమాదం నుండి తప్పించారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సీగ్రెట్ తాగేవారు మత్తు సేవించారు. వేసవికాలంంలో తగులు జాగ్రత్త ఇవ్వండి, రైతులకు మేలు చేయాలని పన్నాల శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## రాములోరికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాము యాదవ్

*నాగారం, మార్చి 25, ప్రభాతవార్త:-*



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ప్రసిద్ధ శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామి వారి కళ్యాణం మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నబోయిన రాము యాదవ్ రాములోరికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు కూరేశం సంతోష్ కుమార్ ఆలయ కమిటీ వైస్ చైర్మన్ కల్లెట్ల పల్లి సోమయ్య డైరెక్టర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపాలిటీలో ఘనంగా హోలీ సంబురాలు

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలో హోలీ వేడుకలు పురస్కరించుకొని సోమవారం మార్కింగ్ వాకర్ సొసైటీ ఆధ్వర్యంలో, 6వ వార్డు బహదూర్ పేటలో యువజన నాయకుల ఆధ్వర్యంలో యువకులతో కలిసి హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఆనందగా పండుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూల నాగయ్య, పుట్ట మల్లేష్, దాసి సంతోష్, గండసంతల మధుసుధన్, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ, పత్తి వెంకటేష్, ఇల్లందులా మల్లేష్, అంకిరెడ్డి కృష్ణ, పల్లె మహేష్, రాయపురం శేఖర్, సంగి నాగరాజు, కమ్మంపల్లి జహంగీర్, కర్రే మహేష్, వస్పరి నవీన్, భాను, ప్రశాంత్, జెట్టా భాను తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు అవగాహనపై పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

**పెన్‌పహాడ్,25మార్చి,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గాజుల మల్కాపురం ,చీదెళ్ల గ్రామాలలో రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా సోమవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ బికె రాహుల్ హెడ్డే ఆదేశాల మేరకు కేంద్ర బలగాలతో పోలీసులు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ సురేందర్‌రెడ్డి,ఎస్ఐ పెరిక రవీందర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,శాంతి భద్రతలను పరిరక్షించుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అనుమతి లేకుండా 50 వేలకు మించి నగదును తరలించవద్దని ,సైబర్ నేరాలకు పాల్పడవద్దని,ప్రజా స్వామ్యాన్ని కాపాడాలంటే ఓటు ఒక్కటే వజ్రాయుధం అన్నారు.తమ సిబ్బందితోపాటు కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్



నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న ఐదు రోజులు భగభగలే

### తల్లడిల్లుతున్న ప్రజానీకం
### ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం

**రఘునాథపాలెం, మార్చి25, ప్రభాతవార్త:-**

రానున్న ఐదురోజుల పాటు ఉష్ణోగ్రతలు క్రమక్రమంగా పెరిగే అవకాశం ఉంది. వాతావరణశాఖ వెల్లడించిన వివరాలను బట్టి చూస్తే మండుతున్న ఎండల వల్ల ప్రజానీకం తల్లడిల్లిపోతున్నారు. భానుడి ప్రతాపానికి ఇండ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. ఉదయం వేళల్లో పొగమంచు వాతావారణం నెలకొని ఉండటంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు సైతం నానా ఇబ్బందులు పడుతున్నారు.మార్చి చివరి వారంలో ఎండలు మండిపోవడంతో వృద్దులు సైతం జంకుతున్నారు.క్రమేపి ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల వరకు ఐదు రోజుల వరకు పెరిగే అవకాశం



ఉందని వాతావరణశాఖ ముందస్తుగానే వెల్లడించింది.పరిసర గ్రామాల్లో సైతం గరిష్ట,కనిష్ట ఉష్ణోగ్రతలు 40 నుంచి 28 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉంది.ఆగ్నేయ దిశలో ఉపరితల గాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ ప్రకటించింది.గడిచిన 24గంటల్లో పగటి ఉష్ణోగ్రతలు వీపరితంగా పెరిగాయి.ప్రతి ఏడాది ఏప్రిల్ నుండి మే మాసంలో ఎండలు ఉధృతి ఆనవాయితిగా ఉంటుంది.ఈ సారి మాత్రం ముందుగానే ఎండల ప్రభావం ముంచుకొస్తుంది.గ్రామాల్లో ఎక్కడ చూసిన చెరువులు ఎండిపోయి, నెరళ్లబారి చుక్కనీరు కూడా లేకపోవడంతో పల్లెసీమలు వాతవరణం కూడా ఒక్కసారిగా వేడిక్కింది. ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు సైతం మండుటెండల వల్ల నరకయాతన పడుతున్నారు.ప్రభుత్వం పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నప్పటికి పిల్లలు సైతం రావడానికి జంకుతున్నారు.రోజువారి వ్యవ సాయ కూలీలు మిరపతోటల్లో పనులకు వెళ్లాలన్నా వేళ లేక పోతున్నారు.వాతావరణ పరిస్థితుల్లో మార్పును బట్టి చూస్తే భానుడి ప్రతాపంలో ప్రజలు అల్లాడిపోతున్న కనీసం గృహాల్లో సైతం ఎండవేడిమి తట్టుకోలేక ఆరుబయట చెట్ల క్రింద కాలం గడుపుతున్నారు.ఉక్కపోతతో ఊపిరాడక మంచాల్లో ఉన్న వృద్దులు సైతం మదనపడుతున్నారు.ఈ ఎండలు క్రమేపి తగ్గుముఖం పట్టని యెడల వృద్దాపంలోని వృద్దులు పిట్టల్లా రాలిపోయే అవకాశం ఉంది. గ్రామాల్లో పూరిండ్లు, రేకుల క్రింద నివశిస్తున్న ప్రజలు వేడిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.

# పాదయాత్రగా వెళ్లి గొటి తలంబ్రాలు సమర్పణ



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండలంలోని నర్సపురం గ్రామంలో ఉన్న వదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం నుండి గొటి తలంబ్రాలను సోమవారం పాదయాత్రగా తీసుకొని భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో సమర్పించారు. ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆ ధ్వర్యంలో భక్తుల బృందంగొటితలంబ్రాలను అందించారు.

**-డబ్ల్యూఎల్ రేగుపల్లి నుండి గొటి తలంబ్రాలు..**

మండల పరిధిలోని డబ్ల్యూఎల్ రేగుపల్లి గ్రామంలో హిందూ సంఘం అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు ఆధ్వర్యంలో గొటి తలంబ్రాలను భద్రాచలంలోని రామాలయం సన్నిధికి తీసుకువెళ్లారు. శ్రీ రామనవమిని పురస్కరించుకొని తయారు చేసిన గొటి తలంబ్రాలు పలువురు గ్రామస్తులు, భక్తులు బృందంగా ఏర్పాడి స్వామివారి ఆలయానికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు రాణి, సావిత్రి, సరోజిని, సుధరాణి, నాగేశ్వరి, రత్నకుమారి, వెంకటరమణ తదితర భక్తులు పాల్గొన్నారు.

# గోటి తలంబ్రాలతో భద్రాద్రికి వచ్చిన భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



ప్రతి నిత్యం ఆధ్యాత్మిక సామాజిక సేవల్లో తరిస్తున్న నృసింహా సేవా వాహిని సోమవారం భద్రాద్రి రామయ్యకు గోటి తలంబ్రాలు ప్రతి సంవత్సరం హోలి పర్వదినాన ప్రతి గడప రామయ్య కళ్యాణం కొరకు ఈ తలంబ్రాలను రామ నామం చెపుతూ గోటితో వలిచి తేవడం ఆనవాయితీ. ఈ సంవత్సరం అనేకమంది భక్తులు పాదయాత్రగా భద్రాద్రికి రావడం జరిగింది. రామయ్య సేవలో మన వంతు సేవలు అందించాలని నృసింహా సేవా వాహిని ఆధ్వర్యంలో నడిచి వచ్చే భక్తుల కొరకు అనేక ప్రాంతాలలో మజ్జిగ పంపిణీ చేసి వారి దాహార్తిని తీర్చడమే కాకుండా సుమారు రెండు వేల మందికి అన్నప్రసాదాన్ని అందించి భక్తుల పాలిట పెన్నిధిగా నిలిచింది. శ్రీనృసింహా సేవా వాహిని సంస్థ ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు డా.కృష్ణచైతన్య స్వామి మాట్లాడుతూ .. రాములు నడియాడిన ఈ పుణ్య భూమిలో రామ కార్యం కొరకు వచ్చే భక్తులకు మా వంతు సేవలందించడం మా అదృష్టంగా భావిస్తున్నామని ప్రతి హోలీ పర్వదినాన మజ్జిగ మంచినీరు, పానకం, అన్నప్రసాదం అందిస్తూ వస్తున్నామని అన్నారు.




# ఘనంగా హోలీ పండుగ వేడుకలు

**పెన్‌పహాడ్,25మార్చి,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో రంగుల పండుగ హోలీని ఆనందోత్సాహాల మధ్య సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు రంగులు పులుముకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ వేడుకలలో లింగాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ తోటి మహిళలతో రంగుల కేళి హోలీ పండుగ నిర్వహించి మహిళల్లో ఆనందాన్ని నింపారు.తెలంగాణ సాంప్రదాయ పండుగ హోలీ పండుగ అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు సుంకరి గౌతమి, మేకల రాజేశ్వరి,సుంకరి రమణ,సుంకరి జయమ్మ,సుంకరి ఉమారాణి, సుంకరి అమృతమ్మ,మౌనిక, శోభారాణి,సారిక,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పట్టణ కమిటీ ఎన్నిక

**మోత్కూరు, ప్రభాతవార్త:**

మోత్కూరు పట్టణ బీజేపీ కమిటీని సోమవవారం స్థానిక ఎస్వీఎం స్కూల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య తెలిపారు. పట్టణ ప్రధాన కార్యదర్శులుగా చేకూరి మల్లేష్, ఆరే శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మరాఠీ అంజయ్య, ముత్తినేని తిరుమలేష్, కార్యదర్శులుగా కందుకూరి ప్రకాష్, బిసు మధు, మామిడాల యాకేష్, సోషల్ మీడియా దశరధను ఎన్నుకోగా కార్యవర్గ సభ్యులుగా అన్నెపు సత్యనారాయణ, నెల్లికొండ మచ్చగిరి, గొడుగు చంద్రమౌళి, పోల్కం శివ, బత్తుల యాదగిరి, యువ మోర్చా పట్టణ అధ్యక్షుఉ దంతూరి భాను, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా ఎడ్ల రాము, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా మాసిరెడ్డి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలుగా దేశబోయిన రమణలను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఈ కమిటీకి పరిశీలకులుగా జిల్లా నాయకులు కొణతం నాగార్జున రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారికి బంగారు హారం బహూకరణ

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారికి పట్టణానికి చెందిన దేశరాజు శంకర్రావు,రూపశ్రీ దంప తులు బంగారు హారాన్ని బహూకరించారు. సోమ వారం సీతమ్మవారి జన్మనక్షత్రం సందర్భంగా ఈ హారాన్ని బహూకరిం చినట్లు శంకర్రావు తెలియజేశారు. హారాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ హారం విలువ రూ.2,25,000లు ఉంటుందని వెల్లడించారు.



# రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హరే రామ నామ జప యజ్ఞం

**-ప్రసాద వితరణ చేసిన బుస్సా రమేష్, శీలం అశోక్ రెడ్డిలు**

రాజాపేట ప్రభాతవార్త:



శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా సోమవారం రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భజన కార్యక్రమం జరిగింది. అత్యంత మహిమగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హరే రామ, హరే కృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాధ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపలిన్ల శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు దామోదర్, శ్రీనివాసులు, సోమయ్య, భాగ్యలక్ష్మి, బాలరాజు, సంతోష్, శేఖర్, భద్రయ్య, రాధమ్మ, నానీ, లక్ష్మణ్, శేఖర్, భిక్షపతి, స్వప్న, రమేష్ పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వాములు వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. జిల్లా విద్యాశాఖలో ఉద్యోగం చేస్తున్న బుస్సా రమేష్, రాధిక కుటుంబ సభ్యులు, సోమారం గ్రామానికి చెందిన న్యాయవాది శీలం అశోక్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రసాదం పంపిణీ చేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. దాత నాల్ల శేఖర్ భజనల్లో పాల్గొన్న పిల్లలకు ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు.

# బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షులుగా భూమండ్ల సతీష్ నియమాకం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన భూమండ్ల సతీష్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తండ కృష్ణ గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల యువ మోర్చా అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ.. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జనమే జయ రెడ్డి, మండల ప్రధాన కార్యదరిశ ఆలేటి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు మల్ల అశోక్, దండు ఉపేందర్,



మండల కోశాధికారి బాల్ద నరసింహులు, మండల కార్యదర్శి బండి కిషన్, కృసాగల మహేందర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, రేగు ఉపేందర్, గడ్డం రమేష్, భూమండ్ల మురళి, గాజుల బంగారి, బాల్ద అజయ్, భూమండ్ల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్‌లో ఘనంగా హోలీ పండుగ సంబరాలు

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ రంగులతో ఆడుకుంటూ ఆనందించే ఏకైక పండుగ హోలీ. ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు హోలీ పండుగ జరుపుకుంటాము. అందులో భాగంగా మండల కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీవాసులు సోమవారం చిన్నారులు, మహిళలు పెద్దలు ఉత్సాహంగా హోలీ పండుగలో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు వేసుకుంటూ ఆనందంగా పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు మణికంఠ శర్మ, బోలగాని సత్యనారాయణ, చామల బాలరాజు రెడ్డి, ఉప్పలంచి శంకర్ గుప్తా, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, సంగు శేఖర్ రెడ్డి, బచ్చ



శ్రీశైలం, కొరటికంటి విజయ చందర్, కొరటికంటి మహేష్, గడ్డం వెంకటేష్, గౌతమ్ రాజు, నందాల మహేష్, లోడు రాజు, కొరటి కంటి అర్జున్ గౌడ్, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో హోలీ పండుగ ఘనంగా నిర్వహించారు.

# హోలీ సంబరాల్లో రాజాపేట పోలీస్ బృందం


రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో సోమవారం హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. వయోభేధం లేకుండా యువకులు, పిల్లలు, పెద్దలు, నాయకులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు చెబుతున్నారు. రాజాపేట ఎస్సై సుధాకర్ రెడ్డి, పోలీస్ బృందానికి రాజాపేట వాసులు ఆనవాయితీగా డప్పు చప్పులతో వెళ్లి రంగులు చల్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, జగదేవపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ మార్వాడి వ్యాపారస్తుడు కమావత్ దీపక్ తన బృందంతో కలిసి పోలీసులకు హోలీ పండుగ శుభాకాంక్షలు చెప్పి రంగులు చల్లారు.



# ఘనంగా అయ్యప్పస్వామి జన్మ నక్షత్ర పూజలు

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ అయ్యప్పస్వామి జన్మ నక్షత్రం సందర్భంగా సోమవారం మండల కేంద్రంఓలని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలోని అయ్యప్ప స్వామి సన్నిధానంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు భాస్కరుని రఘునాధ రాజు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు, శివ భక్తులు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# రాజాపేట మండలంలో ఘనంగా హోలీ సంబరాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం హోలీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉత్సాహంగా సంతోషంగా వయోభేదం లేకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డప్పు చప్పుళ్ళు చేస్తూ ప్రధాన వీధులలో నృత్యాలు చేసుకుంటూ హోలీ ఉత్సవాల్లో పాల్గొన్నారు. బీజేపీ రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు పిలుపుమేరకు రాజాపేటలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు రంగులు చల్లుకుంటూ పండుగలో పాల్గొన్నారు.

## బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా కోయ మధు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా రెండోసారి కోయ మధు నియమితులయ్యారు. సోవ ంవారం ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. ఎంతో నమ్మకంతో బీజ ేవైఎం మండల అధ్యక్షులు మార్క శివకుమార్ నియమించడం సంతో షంగా ఉందని, సహకరించిన బీజేపీ బీజేవైఎం మండల, జిల్లా నాయ కు8లకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.



# ప్రజల సమైక్యతకు సామరస్యభావాలకు హోలీ పండుగ ప్రతీక

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగేళ్లపల్లి రవికుమార్**

భువనగిరి ప్రభాతవార్త:

ప్రకృతి వర్ణాలతో రంగుల హరివిల్లుగా ప్రజల ముంగిట నిలిచి, వసంత రుతువులో ఆహ్వానం పలుకుతూ ఒకరిపై రంగురంగుల పరిమళాలతో ప్రజల మధ్యన సమైక్యతకు సామరస్యభావాలకు నిలిచేది హోలీ పండుగ అని టీపీసీసీ డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్ అన్నారు. సోమవారం దేశవ్యాప్తంగా హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు, యువకులు రంగురంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ పట్టణ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ డెలిగేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తంగళ్ళపల్లి రవికుమార్, ఏసీపీ రవి కిరణ్‌రెడ్డితో కలిసి హోలీ పండుగను ప్రారంభించి ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తంగేళ్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ.. ప్రనతి ఏటా పాల్గొన్న మాసంలో తొలి పండుగ ప్రకృతి తీసుకొచ్చే రంగురంగుల వర్ణాల హోలీ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనంద ఉత్సవాలను నింపాలని ప్రజలు సుఖ సంతోషాలతో గడపాలని రైతులకు పాడిపంటలు సమృద్ధిగా వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రసాయనిక పదార్థాలు లేకుండా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకృతి సిద్ధమైన రంగులతో హోలీ పండుగను జరుపుకోవాలని తెలిపారు. ఆదివారం పట్టణంలోని వివిధ వార్డుల్లో యువకులు కాముని కాల్చి హోలీ పండుగకు స్వాగతం పలికారు. పట్టణంలో ఉదయం నుండే యువతీ, యువకులు, పిల్లలు వివిధ రంగులతో హోలీ పండుగను ఆనందోత్సాహాల మధ్యన ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పచ్చల జగన్, ఒడిచర్ల కృష్ణ యాదవ్, చందు, తుమ్మల వినోద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా రంగులకేళి హోలీ సంబరాలు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 25 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో హోలీ పండుగ వేడుకలను సోమవారం పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కుల, మత, చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా హోలీ పండుగ సందర్భంగా ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకొని ఉత్సాహంగా హోలీ జరుపుకున్నారు. పట్టణ ప్రముఖులు, ప్రజలు, జర్నలిస్టులు, మహిళలు, చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వీధులన్నీ కోలాహలంగా కనిపించాయి. ఈ వేడుకలలో సీనియర్ జర్నలిస్టులు నూకల నరేందర్‌రెడ్డి, టివిఎల్, దేవరం రాంరెడ్డి, దయాకర్‌రెడ్డి, కోల నాగేశ్వరరావు, ఎస్.ఎం.రఫీ, కామళ్ల క్రాంతి, ధూళిపాల శ్రీనివాస్, దుగ్గి ఉషశ్రీ, పిల్లలమర్రి శ్రీ నివాస్, విష్ణుదాస్యం శంకర్, పండ్ల నాగరాజు, నక్క నరేష్, వట్టికూటి మహేష్, జట్టి



తేజస్, ఎస్.కె.జానీపాషా, వెంకటరెడ్డి, రామకృష్ణ, బెక్కం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 25 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణ ప్రధాన రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ము త్తయ్య తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన చింతకాయల వెంకన్న(55) హుజూర్‌నగర్‌లోని ఇందిరాసెంటర్ నుండి సుందరయ్యనగర్‌వైపు నడుచుకుంటూ వెళుతుండగా పాత బస్టాండ్ సెంటర్‌లో ప్రధాన రహదారిపై వెనుక నుండి టిఎస్ 29ఎం 0681 నెంబర్‌గల క్రేన్ డ్రైవర్ చేకూరి రాజేష్ తన క్రేన్ వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపు కుంటూ వచ్చి వెనుక నుండి వెంకన్నను ఢీ కొట్టడంతో కడుపు వద్ద బలమైన గాయాలు తగలగా మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని నిమ్స్ హాస్పటల్‌కు తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడని తెలిపారు. మృతుని బావమరిది ములకలపల్లి రాంగోపిఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## శ్రీలక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్యస్వామి బోనాల జాతర

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 25 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని గోపాలపురంలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్యస్వామి బోనాల జాతర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. గ్రామ పెద్దల సహకారంతో బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శాసనాల నాగసైదయ్య, ఎంపిటిసి చీకూరి రాజారావు, మాజీ ఉపసర్పంచ్ శ్రీను, వెంకటేశ్వరరావు, సైదు లు, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు తదితరులు గ్రామప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 25 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సోమవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. ఈ రంగుల పండుగ అందరి జీవితాలలో ఆనందాలు తీసుకు రావాలని, ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 25 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలుచెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలకవీడు మండలవ్యాప్తంగా హోలీ సంబరాలు

పాలకవీడు మార్చి 25 ప్రభాతవార్త

పాలకవీడు మండలంలో హోలీ పండుగ వేడుకలను సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కుల, మత, చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా హోలీ పండుగ సందర్భంగా ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకొని ఉత్సాహంగా హోలీ జరుపుకున్నారు. ప్రము ఖులు, ప్రజలు, మహిళలు, చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు.



## అమనగల్లు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కూలీ వేడుకలు

వేములపల్లి ప్రభాతవార్త:

హోలీ పండుగను పురస్కరించుకొని సోమవారం వేములపల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో యువత మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా రంగురంగుల రంగ వల్లి కలలను చల్లుకుంటూ ఒకరికొకరు ఆప్యాయతతో పలకరించుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా భావిస్తారని, అమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అశోక కుమారి తెలిపారు. మండలంలోని అమనగల్లు గ్రామంలోని తూర్పు బజారు ఫ్రెండ్షిప్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకలలో ఆయన పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఏర్పాటు చేసిన డిజే వద్ద యువత మహిళలు, పిల్లలు డ్యాన్సులు చేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వీధిలో తిరుగుతూ ఆడుతూ పాటలు పాడుతూ హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత పిల్లలు పాల్గొన్నారు.






## ఘనంగా శ్రీతిరుపతమ్మ, శ్రీగోపయ్యస్వామివారి కళ్యాణ మహోత్సవం

మేళ్లచెరువు మార్చి 25 ప్రభాతవార్త

స్థానిక శ్రీతిరుపతమ్మ, శ్రీగోపయ్యస్వామివారి ఆలయ ప్రాంగణంలో, మండలంలోని వేపలమాదారం గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మ, శ్రీగోపయ్యస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం స్వామివారి అమ్మవారి కళ్యాణ మహోత్సవ ం అత్యంత ఘనంగా జరిగింది. తొలుత శ్రీవిఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, దీపప్రార్ధనలు, సమస్త దేవీ దేవతలకు ఆహ్వానము, ఎదుర్కోళ్ల ఉత్సవం, పట్టు వస్త్రముల సమర్పణ, వివిధ పుష్పాల పూలమాలలతో అలంకరణ, జీలకర బెల్లం, మా ంగల్య ధారణ, తలంబ్రాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మేళతాళముల, మంగళ వాయిద్యములతో అశేష భక్తజన దైవనామస్మరణల నడుమ కళ్యాణ కార్య క్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. హారతులు, మహానీరాజనములు, పల్లకీసేవలు, భజన కోలాటములు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ బత్తుల సాంబయ్య, పదిలోజు గోవిందాచార్యులు, చినపంగు నాగయ్య, అమరనాయిన కొండల్‌రావు, శ్రీనివాసరావు, బోగాల మోహన్‌రెడ్డి, సునిత బాలరాజుతోపాటు ప్రజా ప్రతినిధులు, తిరునాళ్ల జాతర కమిటీ సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బిసి హాస్టళ్ల మరమ్మతులకై నిధులు విడుదల చేయాలి

నేరేడుచర్లటౌన్ మార్చి 25 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బిసి హాస్టళ్ల మరమ్మతులకై రూ.20 కోట్లు నిధులు విడుదల చేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి వసతి గృహాల భవనాలు శిధిలావస్థకు చేరుకున్నాయని, కనీసం మరుగుదొడ్లు, స్నానపు గదుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. భావి భారతదేశ పౌరులు చదువుకునే హాస్టళ్లకు కనీసం గత ప్రభుత్వం సున్నం కూ డా వేయలేదని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వమైనా జూన్ 12న ప్రారంభం కాబోతున్న విద్యాసంవత్సరం నాటికైనా బిసి వసతి గృహాలను అభివృద్ధి చేయాలని కోరారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు.



## దేవాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత



మేళ్లచెరువు మార్చి 25 ప్రభాతవార్త

మండలంలోని వేపలమాదారం గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మ గోపయ్యస్వామి కళ్యాణ మహోత్సవ కార్య క్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మై హోం ఇండస్ట్రీయస్ జనరల్ మేనేజర్ డాక్టర్ కె.నాగేశ్వరరావు, చీఫ్ అడ్వయిజర్ జగన్నాధరావు మాట్లాడుతూ పవిత్ర దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు కనీస సౌకర్యాలు కల్పి ంచేందుకు తాము ఎల్లపుడు అధిక ప్రాధాన్యత ఇస్తా మని, ఆలయాల కళ్యాణ మహోత్సవాల తిరునాళ్ల జాతరకు అన్ని విధాలా సహాయ సహకారములు అందిస్తున్నామన్నారు. ఆలయ మర్యాదలతో కార్య క్రమ నిర్వాహకులు సన్మానించి సత్కరించారు. ఈ కార్య క్రమాలలో అమరనాయిని కొండల్‌రావు, రాంశెట్టి శ్రీనివా సరావుతోపాటు ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో పాల్గొన్న జడ్పీటీసీ సలహాదారు యుగేందర్‌రెడ్డి

**కొండమల్లేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని పలువురు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, యువకులు పెద్దఎత్తున జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్‌రెడ్డితో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పసునూరి యుగేందర్‌రెడ్డి హోలీ వేడుకల్లో పాల్గొని మండల ప్రజలందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కొండమల్లేపల్లి పట్టణంతో పాటు మండల కేంద్రంలోని పలు గ్రామాలల్లో చిన్న పెద్ద తేడా లేకుండా హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగులు పూసుకుని కేరింతలు కొట్టారు. యువత డ్యాన్స్ చేస్తూ



ఉత్సాహంగా గడిపారు. కొన్ని గ్రామాలల్లో మహిళలు,యువకులు సామూహికంగా హోలీ వేడుకలు నిర్వహించారు. హోలీ సంబరాల్లో పాల్గొని ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల యాదగిరి, సుదర్శన్‌రెడ్డి, కర్నాటి శ్రీనివాస్, ముత్తయ్య, ఉట్కూరి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ ప్రముఖులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ఘనంగా హోలీ వేడుకలు

**తుంగతుర్తి, మార్చి 25 ప్రభాతవార్త:**



హోలీ పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామపంచాయతీలోని యువత మహిళలు రంగురంగుల రంగువల్లికలతో ఒకరికొకరు అప్యాయంతో పలకరిస్తూ రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పండుగ చెడుపై మంచి సాధించిన విజయ కేతనంగా భావిస్తారని పేర్కొన్నారు. యువత, మహిళలు, పిల్లలు సైతం వీధిలో తిరుగుతూ ఆడుతూ పాటలు పాడుతూ డ్యాన్స్ చేస్తూ హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని డీజేఎఫ్ జర్నలిస్టులు ప్రత్యేకంగా ప్రజలందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య, మండల అధ్యక్షులు గుండగాని రాము, గౌరవ అధ్యక్షులు పోలేపాక రామచంద్రు, అండం సైదులు, తడకమళ్ల రమేష్, శివ, బొమ్మరబోయిన శ్రీను, గోపగాని శ్రీను, ఎనగందుల శ్రీనివాస్, సుభాష్‌రెడ్డి, సతీష్, మహిళలు, యువత పాల్గొన్నారు.

# కన్నుల పండుగ శివపార్వతుల కళ్యాణం

**మోత్కూరు, ప్రభాతవార్త:**

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం తెల్లవారు జామున శివపార్వతుల కళ్యాణం అంగర రంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి పురవీధుల గుండా శివపార్వతుల విగ్రహాలు ఊరేగింపుగా గ్రామ పురవీధుల గుండా కలియ తిరుగుతూ కావున పున్నాన్ని తొక్కి సోమవారం తెల్లవారు జామున ఆలయ ప్రాంగణానికి చేరుకొని ఆలయ ప్రాంగణంలో వేసిన కళ్యాణ మండపం నందు ఘనంగా బ్రాహ్మణుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్ర గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్లు గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు కళ్యాణంపై కూర్చున్నటువంటి జంటలు తదితరులు పాల్గొని అంగ రంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు.



అనంతరం ఆలయం చుట్టూ దేవుణ్ణి తిప్పి ఆలయంలోకి భగవంతుని ఆవిష్కరించారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### -భక్తులకు అన్నదానం

**మోత్కూరు, ప్రభాతవార్త:**



శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్మాఇ వారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మోత్కూర్ మండలంలో ముషిపట్ల గ్రామంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి గుట్ట మీద అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజారు ఆంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలాదారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరుసలేని కాముడమ్మా హోలీ చెమ్మ కీలీల ఓలి

**మోత్కూరు, ప్రభాతవార్త:**



వరుసలేని కాముడమ్మ ఒలి చెన్నకేళీల హోలీ అంటూ ఆదివాకం రాత్రి నుండే మహిళలు చప్పట్లతో పురుషులు, పిల్లలు కోలాటాలతో కామెడీ, సోమవారం తెల్లవారుజామున నుండి పెద్ద ఎత్తున మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున శివపార్వతుల కళ్యాణం జరిగిన పిమ్మటనే పెద్ద ఎత్తున పుర ప్రముఖులు, మహిళలు, పిల్లలు, రంగు రంగుల వెలువతో ముకాల కలియ పూసుకుంటూ సంబరంగా పురవీధుల గుండా తిరుగుతూ వదిన మరదలు అక్క చెల్లెలు ఎలాంటి భావం లేకుండా సంబరంగా ఘనంగా హోలీ పండుగ నిర్వహించారు. మహిళలు వరుస కలిసిన వారితో బావ అని సంతోష పెడుతూ సంబరంగా వసూలు చేశారు. మనవాళ్లు మనవరాలు సంతోషంగా రంగులు పూసుకుంటు మోత్కూర్ పట్టణంలో చాలా సంతోషంగా హోలీ పండుగ సంబరాలు నిర్వహించారు.




## భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి పుట్టినరోజు వేడుకలు

**నేరేడుచర్లటౌన్ మార్చి 25 ప్రభాతవార్త**



నేరేడచర్లలోని అయోధ్య రామాలయంలో అయ్యప్పస్వామిపీఠం వద్ద సోమవారం అయ్యప్పస్వామి పుట్టినరోజును అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగరంగ వైభవంగా గురుస్వాములు ఐల శ్రీను, చిట్యాల శ్రీను, అలిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి అయ్యప్పస్వామిని దర్శించుకొని పులకించి పోయారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి నాగరాజు, ఉప్పాడ మోహన్‌రెడ్డి, యారవ సురేష్, వజ్రం సత్యనారాయణ, సుక్కి,రాజు, దుర్గారావు, సురేందర్, అమర్‌నాద్, పెద్ది రాజు, వంశీ, సతీష్, వీరారెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం

**నేరేడుచర్లటౌన్ మార్చి 25 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో సోమవారం శ్రీగోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా వేద మంత్రాలతో, మేళ తాళాలతో నిర్వహించారు. వేద పండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, కిశోర్ శర్మల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా మంగళ, సుప్రభాత,విఘ్నేశ్వరపూజ, నూతన వస్త్రాలంకరణ, శాంతికళ్యాణం నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వినియోగములు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో వీధి వీధినా అమ్మవారి ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్స వాన్ని తిలకించారు.

## పెద్దవూరలో ఘనంగా హోలీ సంబరాలు

**పెద్దవూర, మార్చి 25 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో సోమవారం హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. యువకులు, పిల్లలు, పెద్దవారు రోడ్లపైకి వచ్చి సంతోషంగా రంగులు పూసుకుని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువత డ్యాన్స్ చేస్తూ ఉత్సాహంగా గడిపారు. కొన్ని గ్రామాలల్లో మహిళలు,యువకులు సామూహికంగా హోలీ వేడుకలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలల్లో హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబరాలలో మిట్టపల్లి కిరణ్‌కుమార్, పబ్బు గిరి, వెంకన్న, మునిరెడ్డి, కిషన్, నడ్డి ఆంజనేయులు, పద్మారెడ్డి, కర్నాటి అంజిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జాన్‌రెడ్డి, రాము, అంజి, మురళి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# రంగుల కేళీ... హోళీ

## ఘనంగా హోళీ పండుగ వేడుకలు



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

రంగుల కేళీ హోళీ పండగ వేడుకలు ముస్తాబాద్ మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఆదివారం రాత్రి కామదహనం జరిపి సోమవారం హోళీ పండుగ వేడుకలను చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాల్లో చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు, రంగు నీళ్ల చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో పండుగ వేడుకలను జరుపుకున్నారు. చిన్న పిల్లలు, పెద్దలు, యువతీ, యువకులు వారి వారి స్నేహితుల ఇండ్లకు వద్దకు వెళ్లి రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన హోళీ వేడుకల్లో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి పాల్గొన్ని రంగులు చల్లుతూ పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత కాలంలో వాతావరణం చలి నుంచి వేడికి మారుతుందని, దీని వల్ల వైరల్ జ్వరం, జలుబు లాంటి వ్యాధులు ప్రబలుతాయని, కొన్ని ఔషద మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన నీటిని చల్లుకోవడం వల్ల ఈ వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందనేది వాదనతో ఈ పండుగను చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా జరుపుకోవడం ఆనవాయితీ వస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకునికి ఘన సన్మానం

**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున ఎస్సీ కాలనీలో మాజీ వార్డు సభ్యులు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మానుమండ్ల సంతప్ ఆధ్వర్యంలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో ఎవరికి ఏ ఆపద వచ్చినా మాకు అండదండగా ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరువట్ల మహేందర్,నెరవట్ల కిష్టయ్య, మానుమండ్ల భూమయ్య, మొదుంపల్లి భూమయ్య,నెరువట్ల తేజ రాజు,బెజ్జంకి సంతోష్,నెరువట్ల చంద్రయ్య, మానుమండ్ల మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.



## హోళీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్వగృహంలో నాయకులు కార్యకర్తలతో హోళీ వేడుకల్లో పాల్గొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలియజేశారు. వీ

ఎమ్మెల్యే చింతకుంటకు నాయకులు కలర్లు పూసి హోళీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదిగో బోరు శబ్దం...

### శబ్దం వినగానే వాలిపోతున్న కింది స్థాయి సిబ్బంది

### అక్రమంగా వసూళ్లు - రెవెన్యూ ఖజానాకు గండి

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ పట్టణంతోపాటు శివారు ప్రాంతాల్లో నీటి ఇబ్బందులతోపాటు నూతనంగా చేపట్టే ఇంటి నిర్మాణాల్లో బోరు తప్పనిసరి. బోరు వేసేందుకు అనుమతుల కోసం కార్యాలయం చుట్టూ తిరిగిన నెలల తరబడి సమయం పడుతుంది. దీంతో అనుమతులు లేకుండానే బోర్లు వేస్తున్నారు. బోరు శబ్దం వినగానే సంబంధిత శాఖ కింది స్థాయి సిబ్బంది వచ్చి పనులు ఆపేస్తున్నారు. బోరుకు అనుమతి కావాలని లేకపోతే బండిని సీజ్ చేస్తామని బెదిరిస్తున్నారు. ఇటీవల ఓ ఇంటి నిర్మాణానికి బోర్ వేస్తుండగా అనుమతులు ఉన్నాయా అని అడిగి అనుమతులు లేకుంటే వాహనాన్ని సీజ్ చేస్తామని బెదిరించడంతో కొద్ది సేపు బోర్ పనులు నిలిచిపోయాయి. ఆ ఇంటి యాజమాని డబ్బులు ముట్ట చెప్పడంతో కాసేపటి తరువాత యథావిధిగా బోరు పనులు జరిగాయి. ఎలా సాధ్యమైందని ఆరా తీస్తే కొంత మొత్తం ఇస్తే వెళ్లిపోయారని సమాచారం. బోర్ వేస్తే నీళ్ల పడతాయో లేదో కానీ రెవెన్యూ సిబ్బందిలో కాసులైతే పడుతున్నాయి. ఇది వేములవాడ పట్టణంతోపాటు శివారు ప్రాంతాల్లో నిత్యం జరుగుతున్న అవినీతి తంతు. ఎక్కడ బోరు శబ్దం వినిపించిన అక్కడ వాలిపోతుంటారు సంబంధిత శాఖ కింది స్థాయి సిబ్బంది. అనుమతులు లేకుండా పనులు జరిగితే నిలిపివేయాలి కానీ వారిని బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో సంబంధిత శాఖ ఖజానాకు చేరాల్సిన సొమ్ము సిబ్బంది జేబులోకి వెళ్తుంది. వాల్టా చట్టం ప్రకారం బోర్ వేసేందుకు సంబంధిత మండల రెవెన్యూ కార్యాలయంలో డిడి ద్వారా నగదు చెల్లించి స్థల ధ్రువీకరణ పత్రం జతపరిచి దరఖాస్తు చేసుకోవాలి. అయితే మంజూరులో నెలల తరబడి జాప్యం జరుగుతుండటంతో అక్రమంగా బోర్లు వేస్తున్నారు.

**అన్ని మేమే చూసుకుంటాం...**

ఇంటి నిర్మాణాల్లో ఎలాంటి సమస్యలు వచ్చిన అన్ని మేమే చూసుకుంటామని బిల్డర్లు యాజమానుల వద్ద చెప్పుతూ ఇంటి నిర్మాణం పనులు చేపడుతున్నారు. ఇంటి పర్మిషన్ లేకుండా నకిలీ పత్రాలు సృష్టించి సంతకాలు పెడుతూ యాజమానుల దగ్గర అడ్వాన్స్‌లు తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా



బోరు వేసే ముందు కూడా మేమే చూసుకుంటాం మీకు ఏమి సమస్య లేదు అంటూ బోర్ వేసే యాజమాని కాంట్రాక్టర్ కుమ్మక్కయి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎవరైనా వస్తే నేనే చూసుకుంటానని భరోసా ఇస్తున్నారు. శనివారం సాయంత్రం, ఆదివారం సెలవు దినాలు చూసుకొని బోర్లు వేస్తున్నారు. చీకటి పడిన తర్వాత లేదా తెల్లవారు జామున బోర్ వేస్తామని ముహూర్తాలు కూడా వారే చెబుతున్నారు. ఇలాంటి అక్రమంగా జరుగుతున్న వ్యాపారాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఘనంగా హోళీ సంబురాలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని యైటింక్లయిన్‌కాలనీలో ఆదివారం గోదావరిఖని టూటౌన్ సిఐ బి.రవీందర్, పోలీస్ సిబ్బందితో కలిసి హోళీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య ప్రజలు హోళీ వేడుకలను జరుపుకున్నారు. కాలనీలో ఎక్కడ చూసిన హోళీ వేడుకలు కనువిందు చేశాయి. వివిధ సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, చిన్నారులు, యువతీ, యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. ఇలా రంగులు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని ప్రజలు నమ్ముతారు. దీన్ని ప్రేమ, అభిరుచి, భావోద్వేగాలు, బంధుత్వానికి ప్రతీకగా భావిస్తారు. ఈ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఐఎన్‌టియుసి జిల్లా జనరల్ సెక్రటరీగా శంకర్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



ఐఎన్‌టియుసి పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రటరీగా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాలకు చెందిన సింగరేణి ఉద్యోగి నీరటి శంకర్‌ను నియామకం చేస్తూ నియామక కాపీని తెలంగాణ రాష్ట్ర చీఫ్ వైస్ ప్రెసిడెంట్ జనక్ ప్రసాద్ అందించి ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పినందు సంస్థను బలోపేతం చేసేందుకు పని చేస్తానని శంకర్ అన్నారు. తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్డెపల్లి దాసుకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు ఇప్పల్లపల్లి, సీతంపల్లికి మాజీ మంత్రి

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలంలోని ఇప్పల్లపల్లి (రామకృష్ణపూర్), సీతంపల్లి గ్రామాలకు నేడు మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ రానున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాల్లో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి, రైతులను కలుస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## ఘనంగా హోళీ వేడుకలు

**ములకలపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల్లో హోళీ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముత్యాలంపాడు గ్రామంలో యువకులు, చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోళీ సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహించారు. పురవీధుల్లో తిరుగుతూ రంగులు చల్లి సందడి చేశారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో ఈ వేడుకలను ఘనంగా జరిపారు.

## వైభవోపేతంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో హోలీ సేవ





**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో హోలీ పండుగ సందర్భంగా ఆలయ అధికారులు హోలీ సేవా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిత్య కైంకర్యాలు నిర్వహించి సాయంకాలం హోలీ సేవను నిర్వహించిన ఆలయ అర్చకులు ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి హోలీ సేవ నిర్వహించి ఆలయ పశ్చిమ రాజా గోపురం ముందు గల వేంచేపు మండపంలో స్వామివారిని వేయించేపు చేసి అనంతరం హోలీ పండుగ విశిష్టతను భక్తులకు వివరించి చెప్పిన ఆలయ అర్చకులు మన సాంప్రదాయం ప్రకారం హోలీ పండుగ ఎందుకు జరుపుకుంటాము, పండుగ విశిష్టత ఏంటి అనే విషయాలను భక్తులకు అర్థమయ్యే విధంగా వివరించి చెప్పి హోలీ పండుగ నిర్వహించారు. ఆలయ అర్చకులు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రఘు, ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనతో సేవాభావం

### సిఐ చరమందరాజు

రాయినిగూడెంలో అయ్యప్పభక్తుల అన్నదానం



**గరిడేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక చింతన సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తుందని హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు అన్నారు. మండలంలోని రాయినిగూడెం గ్రామంలో సోమవారం అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా అయ్యప్ప భక్తులు నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు సమాజంలో భక్తిభావం పెరగాలని తద్వారా మంచి సమాజం ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు.



అయ్యప్ప భక్తులు కేవలం పూజా కార్యక్రమాలే కాకుండ ఇలాంటి అన్నదానం లాంటివి చేపట్టటం హర్షనీయమన్నారు. మారుతున్న కాలానుగుణంగా ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో నేటి తరానికి టెక్నాలజీ స్పీడుతో పాటు భక్తిభావం, సేవాతత్పురతపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఎవరు ఏస్థాయికి ఎదిగినా కుటుంబ వ్యవస్థ, సంప్రదాయ పద్దతులను మరువరాదని కోరారు. అయ్యప్ప మాలాధారణ అన్ని వర్గాలను భక్తిభావంతో ఒకేచోటికి అందరిని చేర్చుతుందని ఆయన తెలిపారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులు, అయ్యప్ప భక్తులు, గ్రామపెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మొత్తం నా కుటుంబమే

-ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**తుర్కపల్లి ప్రభాతవార్త:** ఆలేరు నియోజకవర్గం మొత్తం నా కుటుంబమేనని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం నాగాయపల్లి తండాలో హోలీ పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హోలీ పండుగ రోజున గిరిజన తండాల్లో సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు. ఈ అదృష్టాన్ని కల్పించారని అన్నారు. తండాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. తండాలో పండుగ వాతావరణం ఉందని అన్నారు. తండా నుండి కరకపట్ల వరకు రోడ్డు వేయిస్తానని అన్నారు. ఎలక్షన్ కోడ్ తర్వాత సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ ఎమ్మెల్యే ప్రత్యేక నిధులతో ఏర్పాటు చేస్తామని అన్నారు. 100 రోజుల్లో ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ ఉచితం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని కోటి రూపాయల రుణాన్ని ఇస్తామని అన్నారు. తండాకు 30 నుండి 40 ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు, పెన్షన్ లేని వారికి పెన్షన్ అందజేస్తామని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు బంధు తండాకు ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తామని అన్నారు. వాటర్ ఫిల్టర్‌ను కూడా అందజేస్తామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేస్తామని అన్నారు. ఐదు సంవత్సరాలు గ్రామాన్ని పార్టీలకు అతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. హోలీ పండుగ రోజున తండా ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి తండాకు వచ్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు రాబోవుకాలంలో అందజేస్తారని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ఆలేరు ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, మోహన్‌బాబు నాయక్, మండల ఉపాధ్యక్షులు బత్త రాములు, రాజారాం నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, నాయకులు పూలపల్లి వెంకటేష్ యాదవ్, దొంకెని వెంకటేష్, రామగోని వెంకటేష్ గౌడ్, సుంకరి సెట్టయ్య, పొంగల కిష్టయ్య, మోత్కుపల్లి రఘు, పసుల సత్యనారాయణ, వల్లపు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బాలు యాదవ్, జింకల ఎల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం





**నిడమనూరు, మార్చి 25, ప్రభాతవార్త :** మండలంలోని ముప్పారం గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కోలాటాలు వేసి ఉత్సాహ పరిచారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలంతా శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరస్వామి దేవస్థానం అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, మేరెడ్డి వెంకట్ రాహుల్‌రెడ్డి, వివేక్‌రెడ్డి, వల్లభ్‌రెడ్డి, నూకల వెంకట్‌రెడ్డి, కోట్ల సైదయ్య, మేరెడ్డి వెంకటరమణ, అంకతి వెంకటరమణ, ఎంపీటీసీ నారాయణ, నాగార్జున, కృష్ణ, మైసయ్య, నరేష్, చెన్నకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## కిరాణ దుకాణం నుండి మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు



**నాగార్జునసాగర్, మార్చి 25, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ పైలాన్ బైపాస్ నందు రవి కిరాణ దుకాణంలో మద్యం అమ్ముతున్నారని సమాచారం మేరకు బెల్ట్ దుకాణంపై ఆకస్మిక దాడి చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్ఐ సంపత్ తెలిపారు.